నిఖార్సయిన వార్తల నిజరూపం

నేటి ధాత్రి

CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES

వరంగల్ శనివారం 25-09-2021 సంపుటి : 17 సంచిక : 127 పేజీలు : 04 రూ॥ 5.00

ఢిల్లీకి చేరుకున్న కేసీఆర్

హైదరాబాద్,నేటిధాత్రి: ముఖ్యమంత్రి కేసీఆర్ శుక్రవారం సాయంత్రం ఢిల్లీకి చేరుకున్నారు. కేసీఆర్ వెంట ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు వినోద్ కుమార్, ఎంపీ సంతోష్ కుమార్,సీఎస్ సోమేశ్ కుమార్ ఉన్నారు. బేగం పేట ఎయిర్‌పోర్టు నుంచి శుక్ర వారం మధ్యాహ్నం ప్రత్యేక విమానంలో సీఎం కేసీఆర్ ఢిల్లీ పర్యటనకు బయల్దేరిన విషయం తెలిసిందే.

నల్గొండలో నీరా ఉత్పత్తి

నల్గొండ: నల్గొండలో నీరా ఉత్పత్తి కేంద్రాలను ఏర్పాటు చేస్తామని మంత్రి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. జిల్లాలోని చండూరులో మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడారు. సర్దార పాపన్న జయంతిని, వర్ధంతిని అధికారికంగా జరిపి తీరుతామని ఆయన పేర్కొన్నారు. దేవతలు తాగే సురా పానకాన్ని కల్లుగా స్వీకరించిన చరిత్ర గీత కార్మికునికి ఉందన్నారు. తెలంగాణలో 4కోట్ల ఈత చెట్లను నాటామని ఆయన తెలిపారు.గౌడ్స్‌కు వైన్స్ లలో రిజర్వేషన్,భువనగిరి వద్ద నందన వనం,నల్గొండలో నీరా ఉత్పత్తి కేంద్రాలను ఏర్పాట్లు చేస్తామని మంత్రి శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు.

దేశానికే ఆదర్శంగా నిలవాలి

➤కోవిడ్ అదుపులో ఉన్నందున అసెంబ్లీ ఎక్కువ రోజులు ➤సమావేశాలు 20 రోజులు జరపాలి: సీఎల్పీ నేత భట్టి

➢ ప్రతీరోజు ప్రశ్నోత్తరాలు ,జీరో అవర్లో సభ్యులకు అవకాశం

➢ఐటీ, ఇండస్ట్రీ ,హరితహారం అంశాలపై చర్చిస్తాం

➢సభ్యుల తక్కువగా ఉన్నా విపక్షాలకు ఎక్కువ సమయం

హైదరాబాద్,నేటిధాత్రి: సభ్యులు చర్చకు ఇచ్చే అంశాలను బట్టి అసెంబ్లీ నిర్వహించాలని సీఎం కేసీఆర్ సూచించారు. కరోనా అదుపులో ఉండటంతో అసెంబ్లీ ఎక్కువ రోజులు జరపాలని నిర్ణయించారు. ప్రతిరోజు ప్రశ్నోత్తరాలు, జీరో అవర్లో సభ్యులకు అవకాశం ఇవ్వాలన్నారు. ప్రభుత్వం తరపున ఐటీ, ఇండస్ట్రీ, హరితహారం అంశాలపై చర్చిస్తామని, బిల్లులపై సభ్యులకు ముందస్తుగా సమాచారం ఇవ్వాలని సీఎం సూచించారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు అసెంబ్లీ వేదికగా చేరవేయాలన్నారు. ముఖ్యమైన అంశాలకు కావలసినంత సమయం కేటాయించాలని, అసెంబ్లీలో కొత్త నిబంధనలు రూపొందించుకొని దేశానికి ఆదర్శంగా నిలవాలన్నారు. తెలంగాణ అసెంబ్లీ ఇప్పటికే దేశానికి ఆదర్శంగా నిలిచిందని చెప్పారు. సభ్యుల సంఖ్య తక్కువగా ఉన్నా విపక్షాలకు ఎక్కువ సమయం కేటాయిస్తున్నామని తెలిపారు. ఇక ముందు కూడా ఇదే పద్ధతి కొనసాగుతుందని కేసీఆర్ ప్రకటించారు.తెలంగాణ శాసనసభ వ్యవహారాల సలహా సంఘం (బీఏసీ) సమావేశం ముగిసింది. స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సీఎం కేసీఆర్, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క తదితరులు హాజరయ్యారు. 8 పనిదినాల పాటు సమావేశాలు నిర్వహించాలని తెరాస ప్రభుత్వం స్పీకర్‌కు ప్రతిపాదించింది. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ హైదరాబాద్‌లో ఎమ్మెల్యేలకు క్లబ్ నిర్మిస్తామని చెప్పారు. దిల్లీలోని కాన్‌స్టిట్యూషన్ క్లబ్ తరహాలో దీన్ని నిర్మిస్తామన్నారు.

సమావేశాలు 20 రోజులు జరపాలి: సీఎల్పీ నేత భట్టి

సీఎల్పీ నేత భట్టి విక్రమార్క మాట్లాడుతూ చాలా అంశాలపై చర్చ చేపట్టాల్సి ఉందని.. 20 రోజుల పాటు అసెంబ్లీ జరపాలని కోరారు. ఈ మేరకు 12 అంశాలపై చర్చించాలని కోరుతూ స్పీకర్‌కు జాబితా అందజేశారు. దీనిపై స్పీకర్ స్పందిస్తూ అన్ని పక్షాల నుంచి జాబితా రావాలన్నారు.ఆ జాబితాలు వచ్చాక పనిదినాలు నిర్ణయిద్దామని చెప్పారు. అయితే ప్రాథమికంగా సమావేశాలను అక్టోబర్ 5వరకు నిర్వహించాలని స్పీకర్ నిర్ణయించినట్లు సమాచారం. బీఏసీ సమావేశానికి ఆహ్వానం అందలేదని భాజపా ఎమ్మెల్యేలు అసంతృప్తి వ్యక్తం చేశారు.

ఉగ్రవాదులకు పాక్ మద్ధతు మానుకోవాలి

- ఉగ్రసంస్థలకు పాకిస్థాన్ ఇస్తోన్న మద్దతును నిశితంగా పర్యవేక్షించాల్సి ఉంది
- ఉగ్ర కార్యకలాపాలపై పాక్ చర్యలు తీసుకోవాలని సూచన
- కష్టకాలంలో ప్రపంచానికే ఇండియానే పెద్దదిక్కు : కమలాహారీస్
- అమెరికా పర్యటనలో దేశ ఉపాధ్యక్షురాలు కమలా హారీస్‌తో మోదీ భేటీ

డెస్క్,నేటిధాత్రి: అమెరికా పర్యటనలో భాగంగా భారత ప్రధాని నరేంద్ర మోదీ, ఆ దేశ ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ మొదటి సారి భేటీ అయ్యారు. ఇరువురి మధ్య మొదటి రోజు పలు అంశాలు చర్చకు వచ్చాయి. ఉగ్రవాద సమస్య గురించి మాట్లాడుతూ.. హారిస్ స్వయంగా పాకిస్థాన్ ప్రస్తావనను తీసుకువచ్చారు. ఉగ్రవాద సంస్థలకు ఆ దేశం మద్దతు ఇవ్వడం మానుకోవాలని ఈ సందర్భంగా హితవు పలికారు. దీనికి సంబంధించిన వివరాలను భారత విదేశాంగ శాఖ కార్యదర్శి హర్షవర్ధన్ శ్రింగ్లా మీడియాకు వెల్లడించారు.

ఉగ్రవాదం సమస్య చర్చకు వచ్చినప్పుడు.. అమెరికా ఉపాధ్యక్షురాలు పాకిస్థాన్ పాత్రను స్వయంగా ప్రస్తావించారు. ఉగ్రసంస్థలకు పాకిస్థాన్ ఇస్తోన్న మద్దతును నిశితంగా పర్యవేక్షించాల్సి ఉందన్నారు. ఉగ్రవాద కార్యకలాపాలపై పాక్ చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే కొన్ని దశాబ్దాలుగా భారత్ బాధితురాలిగా ఉందని మోదీ వాస్తవాన్ని వెల్లడించగా.. ఆమె అంగీకరించారు' అని శ్రింగ్లా వెల్లడించారు. అలాగే ఇటీవల చోటుచేసుకున్న పలు అంతర్జాతీయ పరిణామాలపై మోదీ, కమల తమ అభిప్రాయాలు పంచున్నారని చెప్పారు.మూడు రోజుల అమెరికా పర్యటనలో భాగంగా.. మొదటి రోజు కమలా హారిస్, ఆస్ట్రేలియా, జపాన్ ప్రధానులతో మోదీ సమావేశమయ్యారు. ప్రముఖ సంస్థల సీఈఓలతో చర్చలు జరిపారు. ఇక రెండో రోజు అధ్యక్షుడు జో బైడెన్, క్వాడ్ నేతలతో భేటీ కానున్నారు.

ప్రారంభమై.. వాయిదా

- సోమవారానికి వాయిదా వేసిన స్పీకర్
- మాజీ శాసనసభ్యుల మృతికి సంతాపం తెలిపిన సభ

హైదరాబాద్,నేటిధాత్రి: శుక్రవారం తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి తన ప్రసంగంతో సమావేశాలను మొదలుపెట్టారు. ఈ మధ్య కాలంలో చనిపోయిన 8 మంది మాజీ శాసనసభ్యులకు ఈ సంధర్భంగా సంతాపం తెలిపారు. అనంతరం సభను సోమవారానికి వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ ప్రకటించారు.అలా ప్రారంభమైన అసెంబ్లీ సమావేశాలు కేవలం సంతాపాలకే పరిమితమై వాయిదా పడడం పట్ల ప్రతిపక్షాలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశాయి.

- అసెంబ్లీ సమావేశాల్లో ఈ రోజు మొత్తం 8 మంది మాజీ శాసనసభ్యుల మృతికి సంతాపం ప్రకటించారు.
- భద్రాచలం జిల్లా బూర్గంపాడు మాజీ ఎమ్మెల్యే కుంజా భిక్షం మృతికి సంతాపం ప్రకటించారు. కుంజా భిక్షం ఏప్రిల్ 24, 2021న మరణించారు.
- ములుగు మాజీ ఎమ్మెల్యే చందూలాల్ మృతికి సంతాపం తెలిపారు. చందూలాల్ రెండు సార్లు లోకసభకు కూడా ప్రాతినిధ్యం వహించారు. చందూలాల్ ఏప్రిల్ 15, 2021న మరణించారు.
- కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మాజీ శాసనసభ్యులు కేతిరి సాయిరెడ్డి మృతిపట్ల సభ తీవ్ర సంతాపం తెలియజేసింది. సాయిరెడ్డి ఏప్రిల్ 23, 2021న మరణించారు.
- కరీంనగర్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మేనేని సత్యనారాయణ మృతిపట్ల సభ తీవ్ర సంతాపం తెలియజేసింది. సత్యనారాయణ ఏప్రిల్ 27, 2021న మృతిచెందారు.
- వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మాచర్ల జగన్నాథం మృతిపట్ల సభ తీవ్ర సంతాపం తెలియజేసింది. జగన్నాథం ఏప్రిల్ 30, 2021న మృతిచెందారు.
- మెదక్ జిల్లా రామాయంపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు రాజయ్య ముత్యంరెడ్డి మృతిపట్ల సభ తీవ్ర సంతాపం తెలియజేసింది. ముత్యంరెడ్డి మే 3, 2021న మృతిచెందారు.
- భద్రాద్రి జిల్లా సుజాత నగర్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు బొగ్గారం సీతారామయ్య మృతిపట్ల సభ తీవ్ర సంతాపం తెలియజేసింది. సీతారామయ్య మే 7, 2021న మృతిచెందారు.
- భద్రాద్రి జిల్లా కొత్తగూడెం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు చేకూరి కాశయ్య మృతిపట్ల సభ తీవ్ర సంతాపం తెలియజేసింది. కాశయ్య మే 25, 2021న మృతిచెందారు.

కాంగ్రెస్‌లో ఎవరు హీరో కాదు

రేవంత్ వ్యవహారంపై జగ్గారెడ్డి ఫైర్

హైదరాబాద్ ,నేటిధాత్రి: పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ఒంటెత్తు పోకడపై ఫైర్ అయ్యారు ఎమ్మెల్యే జగ్గారెడ్డి. ఇదీ కాంగ్రెస్ పార్టీనా.. లేక ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీనా అని అన్నారు. అసెంబ్లీ హాల్లో కాంగ్రెస్ ఎల్‌పి సమావేశంలో పార్టీ ఎమ్మెల్యేలు, సీఎల్‌పీ నేత భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబు, సీతక్క, జగ్గారెడ్డి, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పాల్గొన్నారు. అయితే సీఎల్‌పీ సమావేశంలో పార్టీ నేతల తీరుపై మండిపడ్డారు ఎమ్మెల్యే జగ్గారెడ్డి. పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి తీరుపై పార్టీ నేతల దగ్గర అసంతృప్తి వ్యక్తం చేశారు. వ్యక్తిగత ప్రచారం కోసం ఆరాటపడితే కాంగ్రెస్ పార్టీలో కుదరదన్నారు. జహీరాబాద్ వస్తే కనీసం గీతారెడ్డికి సమాచారం ఇవ్వలేదన్నారు జగ్గారెడ్డి.జహీరాబాద్ లో క్రికెట్ మ్యాచ్ విషయంపై కనీసం గీతారెడ్డికి సమాచారం ఇవ్వరా..? అని ప్రశ్నించారు. చర్చ లేకుండానే రెండు నెలల కార్యాచరణ ఎలా ప్రకటిస్తారని మండిపడ్డారు. సంగారెడ్డి జిల్లాకి వస్తే... వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్న తనకే సమాచారం ఇవ్వారా అని ప్రశ్నించారు. కాంగ్రెస్‌లో ఏ ఒక్కరు హీరో కారన్నారు.

ముడుపులదే విజయం

గ్రామస్తులు అభ్యంతరం తెలిపిన వ్యక్తి అంగన్వాడీ టీచర్ ఎట్లా..!

- ఎట్టకేలకు పై రవి ముడుపుల దే విజయం మంచిర్యా జిల్లా వ్యక్తి ఖరారు.
- జిల్లా కలెక్టర్ చొరవ ఎందుకు తీసుకోలేదు స్థానికులు కాదని చెప్పినా నియమించడం వెనుక కారణం ఏమిటి...?
- కమిషనర్ సిఐసిడి ఎస్ మహాదేవపూర్ అంగన్వాడీ భర్తీ అయిన పోస్ట్ లపై విధులకు అనుమతించ కుండా ప్రత్యేక దర్యాప్తు జరపాలి. మండల ప్రజలు.

మహాదేవపూర్,నేటిధాత్రి: జిల్లా వ్యాప్తంగా అంగన్వాడి పోస్టులకు సంబంధించి భర్తీ ప్రక్రియ విషయంలో ఎన్నో అవకతవకలు బడా నాయకుల కను సైగ లో పోస్టుల కొరకు ప్రతిపాదించడం జరుగుతుందని జిల్లాతో పాటు మహదేవ్పూర్ మండలం అంతా కోడై కూస్తున్న అప్పటికి ఎట్టకేలకు నాయకుల పైరవీలు ముడుపులు అదేవిధమైనట్టు సాక్ష్యం అం మహదేవపూర్ మండలంలోని మెట్పల్లి అంగన్వాడి పోస్ట్ మంచిర్యాల జిల్లా కు సంబంధించిన వ్యక్తికి ఖరారు చేయడం ఇలా మరెన్ని పోస్టులు ఖరారు చేసారో అనే సమాచారం మరికొద్ది సమయంలో బయటికి రాక తప్పదని మండల మంతా చర్చలు కొనసాగిస్తున్నారు. మెట్ పల్లి గ్రామం అంగన్ వాడి పోస్టు పక్క జిల్లా వ్యక్తిని కేటాయించడంపై గ్రామమంతా అధికారుల తీరుకు కంటతడి పెడితే పరిస్థితి నెలకొని ఉంది.





గ్రామస్తులు అభ్యంతరం తెలిపిన వ్యక్తి అంగన్వాడీ టీచర్ ఎట్లా..!

అంగన్వాడీ పోస్టుల భర్తీ ల విషయంలో మండలంలోని మెట్పల్లి గ్రామానికి అంగన్వాడీ పోస్టుల భర్తీకి సంబంధించి బిసి బి కేటగిరి ప్రవేశపెట్టి దరఖాస్తు కోరడం జరిగింది కానీ బీసీ బి కు సంబంధించిన గ్రామంలో ఎవరు కూడా లేకపోవడం పలువురు స్థానికులు అంగన్వాడి టీచర్ పోస్టు కు దరఖాస్తు చేసుకోవడం జరిగింది ఇదే క్రమంలో మెట్పల్లి గ్రామంలో జీవన ఉపాధి నిమిత్తం కొరకు వచ్చిన మరో వ్యక్తి దరఖాస్తు చేసుకోవడం జరిగింది ఆ వ్యక్తి బి సి బి క్యాటగిరి కి చెందినవారు కావడం తో సదరు వ్యక్తికి అంగన్వాడి టీచర్ పోస్టులు మరి ఎవరు కూడా బి సి బి కేటగిరీకి చెందిన వారు లేకపోవడంతో మంచిర్యాల జిల్లా నుండి జీవన ఉపాధి నిమిత్తం వచ్చిన ఆ మహిళకు అంగన్వాడి టీచర్ పోస్టులు అర్హులుగా ప్రకటిస్తూ ఉత్తర్వులను జారీ చేయడం జరిగింది. గ్రామానికి సంబంధించిన వ్యక్తులు అంగన్ వాడి పోస్టు ఇతర జిల్లా వాసులకు నియమితులైతే గ్రామానికి ఎంతో ఇబ్బందికర పరిస్థితి ఎదుర్కోవాల్సి వస్తుందని గ్రామంలో ఒక అమాయక మహిళ అంగన్వాడీ టీచర్ పోస్ట్ దక్కకుండా పోతుంది అని గ్రామస్తులు జిల్లా కలెక్టర్ కు అలాగే స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం లో అభ్యర్థన వ్యక్తపరుస్తూ దరఖాస్తులను అందించడం జరిగింది. గ్రామస్తుల దరఖాస్తు మేరకు పరిశీలించాల్సిన అధికారులు జీవన ఉపాధి కొరకు వచ్చిన మహిళను టీచర్ పోస్టులు భర్తీ చేయడం తో పెద్ద ఎత్తున అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

ఎట్టకేలకు పై రవి ముడుపుల దే విజయం మంచిర్యాల జిల్లా వ్యక్తి ఖరారు.

మండలం లో అంగన్వాడి పోస్టుల భర్తీ ప్రక్రియ విషయంలో అమాయక దరఖాస్తు దారులకు ఎట్టకేలకు అన్యాయమే జరిగిందని పైరవీలు ముడుపుల దే విజయం అయిందని దానికి ప్రత్యక్ష సాక్ష్యంగా జిల్లాకు సంబంధంలేని పక్క జిల్లా నుండి బతుకుదెరువు నిమిత్తం వచ్చిన కుటుంబంలోని ఓ మహిళకు అంగన్ వాడి పోస్టు కొరకు నియమించడం బడా నాయకులు అధికారులు గురువులకు లొంగిపోయి గ్రామానికి సంబంధించిన ఏలాంటి ఆధారం లేనప్పటికీ పక్క జిల్లాల నుండి జీవన ఉపాధి కొరకు వచ్చిన మహిళకు అర్హులుగా ప్రకటించడం ఈరోజు మండలం లో అధికారుల తీరుపై పెద్ద ఎత్తున అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

జిల్లా కలెక్టర్ చొరవ ఎందుకు తీసుకోలేదు స్థానికులు కాదని చెప్పినా నియమించడం వెనుక కారణం ఏమిటి...?

మహాదేవపూర్ మండలంలోని మెట్పల్లి అంగన్వాడి టీచర్ పోస్టు భర్తీకి సంబంధించి ఇతర జిల్లాకు చెందిన వ్యక్తులు దరఖాస్తు చేసుకోవడం జరిగిందని గ్రామస్తులు రెండుసార్లు జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు చేసుకున్న వ్యక్తి అంగన్ వాడి పోస్టు అర్హుడు కాదని గ్రామానికి ఎలాంటి సంబంధం లేదని జీవన ఉపాధి నిమిత్తం ఇక్కడికి వచ్చి నివసిస్తున్నారని గ్రామస్తులు జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందించడం జరిగింది కానీ గ్రామస్తులు అభ్యంతరం వ్యక్తం చేసినప్పటికీ ఇతర జిల్లాకు చెందిన మహిళలు అంగన్వాడి టీచర్ పోస్టులు పంపించడంతో జిల్లా కలెక్టర్ దరఖాస్తు చేసినప్పటికీ అధికారులతో పకడ్బందీగా విచారణ జరిపించి ఒక పోవడంతోనే గ్రామానికి అన్యాయం జరిగిందని బి సి బి క్యాటగిరి కి చెందిన వ్యక్తులు లేనప్పటికీ తిరిగి జిల్లా కలెక్టర్ గ్రామంలో ఉన్న కులాలను పరిగణలోకి తీసుకొని కొత్త నోటిఫికేషన్ జారీ చేయాల్సింది పోయి గ్రామం కానీ జిల్లా కానీ జీవనోపాధి నిమిత్తం వచ్చిన మహిళకు అంగన్వాడీ టీచర్ పోస్ట్ కారిణిగా ప్రకటించడంతో తమ విన్నపాలను పై జిల్లా కలెక్టర్ స్పష్టమైన దృష్టి సాధించలేదని గ్రామస్తులు ఆవేదన చెందుతూ జిల్లా కలెక్టర్ తమ దరఖాస్తులపై అశ్రద్ధ వహించారని గ్రామమంతా ఆవేదన చెందుతుంది.

కమిషనర్ సిఐసిడి ఎస్ మహాదేవపూర్ అంగన్వాడీ భర్తీ అయిన పోస్ట్ లపై ప్రత్యేక దర్యాప్తు జరపాలి : మండల ప్రజలు.

మహాదేవపూర్ మండల ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని మహదేవపూర్ మండలంలో 27 అంగన్వాడీ ఆయా టీచర్ పోస్టులకు భర్తీ కు సంబంధించి అవకతవకలు పెద్ద మొత్తంలో జరిగాయని మండలంలోని పలు కేంద్రాల్లో పలు కారణాల వల్ల అర్హులను ప్రకటించలేదని ప్రత్యేకంగా మెట్పల్లి గ్రామంలో పక్క జిల్లాకు సంబంధించిన మహిళ ను గ్రామస్తులు అభ్యంతరం తెలిపిన అప్పటికీ మండల స్థాయి నుండి జిల్లా కలెక్టర్ వరకు వారి అభ్యర్థనను తిరస్కరించింది పక్క జిల్లా వ్యక్తికి అర్హులుగా ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం ఇలా మండలంలో ఇల్లు అమాయక మహిళలు రాజకీయ నాయకులు అధికారుల వ్యవహారానికి బలి కావడం జరిగిందని భర్తీ ప్రక్రియ లోనే ఎన్నో అవకతవకలు అర్హత ఉన్నప్పటికీ అనర్హులుగా ప్రకటించి మరోవైపు అర్హత గుర్తించే ఈ ప్రక్రియలో ఐదుగురు పేర్లను పొందుపరచడం లాంటి తెలివితేటలను అధికారులు ఉపయోగించడం జరిగిందని కమిషనర్ ఐసిడిఎస్ మహాదేవపూర్ మండల అంగన్వాడీ పోస్టులో అర్హులుగా ప్రకటించిన వాటికి సంబంధించిన పాత్రల్లో ఎన్నో అవకతవకలు ఉన్నాయని జిల్లా అధికారులతో ఒక ప్రత్యేక కమిటీ ని నియమించి విచారణ చేపట్టాలని అప్పటివరకు కొత్తగా అర్హులుగా గుర్తించిన వారిని విధులకు తీసుకోవద్దని మండల ప్రజలు కోరుతున్నారు.

పీఆర్ టీయూ జిల్లా అధ్యక్షుడు ఈదునూరి రవీందర్ రెడ్డికి సన్మానం

చెన్నారావుపేట-నేటిధాత్రి:మండల కేంద్రంలోని కస్తూరిభా బాలికల పాఠశాలలో ఇటీవలే పి ఆర్ టీయూ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన ఈ దునూరి రవీందర్ రెడ్డి ని మండల అధ్యక్షుడు పూజారి సురేందర్ గౌడ్ కార్యదర్శి నీలం రమేష్ లను సమగ్ర శిక్ష అభియాన్ కస్తూరిభా పాటశాల కాంట్రాక్టు ఉద్యోగులు శాలువతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఉద్యోగుల సమస్యలను హెల్త్ కార్డ్స్ ఉద్యోగ భద్రత వేతనాల పెంపుపై ప్రత్యేక శ్రద్ధ కల్పించాలని జిల్లా అధ్యక్షుడు ఈదునూరి రవీందర్ రెడ్డి ని కోరారు ఈకార్యక్రమంలో దుగ్గొండి అధ్యక్షుడు సుధాకర్ . ఉపాధ్యాయులు రఘు శ్రీధర్ స్పెషలాఫీసర్ జ్యోతి సబిత.రాజ్యలక్ష్మి. తేజస్విని. షాహీన మంజుల సంధ్య రజిత అనిత స్వరూప దేవిక మౌనిక . నాగరని సుజాత మౌనిక కమల సుమలత తదితరులు పాల్గొన్నారు

పౌష్టికాహారం ఎంతో ముఖ్యం

ధర్మసాగర్, నేటిధాత్రి:ఆరోగ్యవంతమైన సమాజం కోసం పౌష్టికాహారం ఎంతో ముఖ్యమని ఎంపీడీవో జవహర్ రెడ్డి అన్నారు. శుక్రవారం పోషణ వారోత్సవాల్లో భాగంగా ధర్మసాగర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో ఆఫీసులో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, పిల్లలు అందరూ కూడా అంగన్వాడీల ద్వారా అందిస్తున్న పోషకాహార పదార్థాలను తీసుకొని పూర్తి ఆరోగ్యవంతంగా ఉండాలని అన్నారు. సరైన పౌష్టికాహారం తీసుకున్నప్పుడే రోగనిరోధక శక్తి పెరిగి పూర్తి ఆరోగ్యంగా ఉండగలవని అన్నారు. పోషకాహార వారోత్సవాలలో భాగంగా అందరూ కలసి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ ఎపిడి, ఎంపీవో, ధర్మసాగర్ సెక్టార్ సూపర్వైజర్ అరుణ, పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

బలోపేతం కోసం అందరు కృషి చెయ్యాలి

నంగునూర్ నేటి ధాత్రి:కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కార్యకర్తలందరు కృషి చెయ్యాలని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి సూచించారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో అధ్యక్షులు తప్పెట శంకర్ అధ్యక్షతన శుక్రవారం కోండంరాజ్ పల్లి గ్రామాం నూతన గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వచ్చిన దేవులపల్లి యాదగిరి మాట్లాడుతూ సిద్ధిపేట నియోజ కవర్గంలో కాంగ్రెస్ పార్టీ కి పూర్వ వైభవం కోసం ప్రతి కార్యకర్త ఒక్క సైనికుని లాగ పనిచేయాలని పిలుపు నిచ్చారు.రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీని అధికారం దిశగా ముందుకుకు తీసుకుపోవాలని స్పష్టం చేశారు.నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకోసం చేసిన పథకాలు వాటి అమలు తెరాస ప్రభుత్వం ఇచిన హామీలు అమలు కానీ తీరును ఇద్దరి పాలన వ్యత్యాసాలను ప్రజలకు వివరించాలని తెలిపారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ని బలోపేతం చేసి విజయ తీరాలకు చేర్చాలన్నారు.గ్రామశాఖ అధ్యక్షులు గా ఇస్కిల్ల అనిల్ ,వర్కింగ్ అధ్యక్షులు కూతురి సంపత్ , ఉపాధ్యక్షులుగా కాపుల బాలకృష్ణ ,ప్రధాన కార్యదర్శి పెంతల తిరుపతి అను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమములో తప్పెట శంకర్ ,అచ్చినసత్తయ్య ,చెలికాని యాదగిరి ,సందీప్ తదితరులు పాల్గొన్నారు..

నహీంరుస్తుం చిత్రకళా ప్రదర్శన

సిద్దిపేట నేటి ధాత్రి:శుక్రవారం ఆర్ ఎన్ మెట్రో గార్డెన్ పంక్షన్ హాల్ సిద్దిపేటలో నైరూప్య చిత్రకారుడు నహీంరుస్తుం చిత్రించిన పదమూడు నైరూప్య చిత్రాల ప్రదర్శన అంతర్జాతీయ చిత్రకారులు రుస్తుం లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళలు సంస్కృతి మూలాలు సహజీవన కేంద్రాలు ఇకమత్య ప్రబోధాలు చిత్రకళ లిపిలేని ప్రపంచ భాష అని, మనం అనుకున్న భావాలను నైరూప్య చిత్రాల్లో దర్శించుకోవచ్చన్నారు.నైరూప్య చిత్రాల్లో నహీంరుస్తుం కృషి అభినందనీయమని అన్నారు. చిత్రకళను ఆదరించి జీవితాలను కళావంతం చేసుకోవాలన్నారు. నహీంరుస్తుం మాట్లాడుతూ ప్రపంచ చిత్రకళా సామ్రాజ్యంలో నైరూప్య చిత్రకళకు ప్రత్యేక స్థానం ఉందని, సిద్దిపేటలో కూడా నైరూప్య చిత్రాలను ఆదరిస్తున్నారని తెలిపారు. నేటి నుండి 30 సెప్టెంబర్ ఉ,10 సా,7 వరకు సందర్శించగలరని కోరారు. ఈ కార్యక్రమంలో మెట్రో గార్డెన్ అధినేత అబ్దుల్ రియజుద్దీన్, వసీం,సలావుద్దీన్, సిరాజ్, గడ్డం నాగరాజు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పనులను పరిశీలించిన ఎంపీడీఓ



దుగ్గొండి, నేటిధాత్రి :మండలంలోని చంద్రయ్యపల్లి,లక్ష్మీపురం గ్రామాలలో దుగ్గొండి ఎంపీడీఓ కృష్ణ ప్రసాద్ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను పరిశీలన చేశారు.అలాగే చంద్రయ్య పల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో రికార్డులకు తనిఖీలు నిర్వహించారు.విలేజ్ పార్కును సందర్శించారు. ఈ కార్యక్రమాలలో సర్పంచ్ పల్లాటి భవాని కేశవరెడ్డి,పంచాయితీ కార్యదర్శులు రజినీ,సరిత,తదితరులు ఉన్నారు.

రేషన్ డీలర్ల సమస్యలను పరిష్కరించాలి

నడి కూడ నేటి ధాత్రి:రేషన్ డీలర్లు ఎదుర్కొన్న సమస్యలను తక్షణమే ప్రభుత్వం పరిష్కరించాలని నడికూడ మండలం రేషన్ డీలర్ల సంక్షేమ సంఘ అధ్యక్షుడు సర్వేశం కోరారు. శుక్రవారం మండలం లో ఆయన మాట్లాడుతూ నాలుగు నెలలుగా రేషన్ డీలర్లకు రావలసిన కమిషన్ల డబ్బులు అందటం లేదన్నారు. కరోణ సమయంలో గత నాలుగు నెలల నుండి ఉచిత బియ్యం పంపిణీ చేస్తున్న రేషన్ డీలర్లకు ప్రభుత్వం కమిషన్ చెల్లించకపోవడంతో రేషన్ డీలర్లు పస్తులు ఉండాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాలలో అందరికీ సకాలంలో బియ్యం అందిస్తున్న రేషన్ డీలర్లు మాత్రం వాళ్ల కుటుంబం పస్తులు ఉండాల్సిన పరిస్థితి నెలకొందని, వాళ్ల కుటుంబ పోషణ భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. రేషన్ డీలర్లకు ఎలాంటి జీతభత్యాలు లేకుండా కమిషన్ మీదనే ఆధారపడి ఉంటుందని ఆ కమిషన్ చెల్లించకపోవడంతో షాపు నిర్వహణకు కావాల్సిన రూమ్ కిరాయి, కరెంటు బిల్లులు, హమాలి ఖర్చులు, సహాయకుడి ఖర్చులు, రేషన్ డీలర్లకు భారం అయిందని ప్రభుత్వం ఇప్పటివరకు చెల్లించకుండా ఉంటే అవి రేషన్ డీలర్లకు పెను సవాల్గా మారాయని అన్నారు. నెలకు షాపు నిర్వహణకు 5000 వరకు ఖర్చు వస్తుందని ప్రభుత్వం వెంటనే స్పందించి రేషన్ డీలర్లకు నాలుగు నెలలుగా చెల్లించాల్సిన కమిషన్లు చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు.

పోషకాహారంతో పరిపుష్ట భారత్

హైదరాబాద్ నేటి ధాత్రి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆకాశవాణిలో వచ్చే 'మన్ కీ బాత్' కార్యక్రమంలో గత ఏడాది ఆగస్టు 30న మాట్లాడుతూ పౌష్టికాహార ప్రాధాన్యతను గురించి వివరించారు. "ఆహారాన్ని బట్టి మన మానసిక, భౌతిక వికాసం ఉంటుంది. విభిన్న రంగాల్లో పిల్లల శక్తి సామర్థ్యాల ప్రదర్శనలో పౌష్టికాహారానిది ప్రధాన పాత్ర.గర్భంలో ఉన్నప్పటి నుంచి అందిన పోషకాహారాన్ని బట్టే చిన్నారుల్లో మానసిక వికాసం, ఆరోగ్యం ఉంటాయి.తల్లికి మంచి పౌష్టికాహారం లభించడం కూడా పిల్లలకు ముఖ్యమే.పోషకాహార ఉద్యమంలో ప్రజల భాగస్వామ్యం చాలా ముఖ్యమని ప్రధాన మంత్రి అన్నారు.పోషకాహార మాసోత్సవం సందర్భంగా సెప్టెంబర్ నెలలో 'మై గవ్ పోర్టల్' ద్వారా ఈ అంశం పై క్విజ్, మీమ్ పోటీ నిర్వహిస్తామని తెలిపారు. ఇంకా విశాల భారత్ లో విభిన్న ప్రాంతాల్లో తీసుకొనే ఆహారంలో ఎన్నో వైవిధ్యాలు ఉన్నాయి.సీజన్ ను బట్టి ఆయా ప్రాంతాల్లో పండే పండ్లు,కూరగాయలు,ఇతర ఆహార వస్తువులతో పౌష్టికాహార ప్రణాళికను రూపొందిస్తున్నామని, దేశంలోని ఏయే జిల్లాల్లో ఏయే పంటలు పండిస్తున్నారని, వాటి పౌష్టికాహార విలువ ఎంత అన్న సంపూర్ణ సమాచారాన్ని అందించేలా భారతీయ 'వ్యవసాయ కోశాన్ని' తయారు చేస్తున్నామని ప్రధాన మంత్రి 'మన్ కీ బాత్' లో వివరించారు. పౌష్టికాహార ప్రధాన్యం గుర్తించిన కేంద్ర ప్రభుత్వం ప్రతి ఏడాది సెప్టెంబరు నెలలో పోషణ్ మాసోత్సవం నిర్వహిస్తోంది. ఈ ఏడాది అందరి భాగస్వామ్యంతో ఆరోగ్యవంతమైన జీవితంలోకి పయనిద్దాం అనే నినాదంతో ఈ ఏడాది పోషణ మాసోత్సవాలు నిర్వహించుకుంటున్నామని తెలిపారు.ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్వచనం ప్రకారం "ఆరోగ్యం అంటే శారీరక, మానసిక, సామాజిక అభివృద్ధి అంశాలలో పరిపూర్ణంగా ఉండి, ఎటువంటి రుగ్మతలు లేకుండా ఉండటం". "ఈ రోజు నా పళ్ళెంలో" ('మై ప్లేట్ ఫర్ ది డే') పేరుతో ప్రజలు ఏ ఆహారాన్ని ఎంత మోతాదులో తీసుకోవాలి, దానివల్ల ఎన్ని కేలరీల శక్తి వస్తుందనే వివరాలను భారత వైద్య పరిశోధనా మండలి (ఐ.సి.ఎమ్.ఆర్.) వెల్లడించింది. కేంద్ర మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ దేశవ్యాప్తంగా ప్రజలలో ముఖ్యంగా జనాభాలో 70 శాతం పైగా ఉన్న మహిళలు, చిన్నారులకు ఉచితంగా పౌష్టికాహారాన్ని ప్రాథమిక వైద్య, ఆరోగ్య సేవలు అందించి, వారు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండేలా చూసేందుకు అనేక పథకాలు రూపొందించి అమలు చేస్తోంది. ఇంకా పౌష్టికాహారం పై ప్రజలలో అవగాహన కల్పించేందుకు ప్రతి సంవత్సరం సెప్టెంబర్ నెలలో "జాతీయ పౌష్టికాహార మాసోత్సవాలు" పెద్ద ఎత్తున (రాష్ట్రీయ పోషక్ మహా) నిర్వహిస్తోంది.ఈ సందర్భంగా పౌష్టికాహారం ప్రాధాన్యత, ఈ సమస్య నివారణకు ప్రభుత్వం అమలు పరుస్తున్న వివిధ పథకాల గురించి తెలుసుకుందాం.ఆహారంతో ఆరోగ్యం, అభివృద్ధి ప్రభుత్వం పౌష్టికాహార లోప సమస్య నివారణకు ఎన్ని పథకాలు అమలుచేస్తున్నా ఆహార నియమాలు, పౌష్టికాహారం పట్ల ప్రజల్లో అవగాహన వచ్చినప్పుడే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుంది. ప్రజల ఆహారపు అలవాట్లు, జీవనశైలి సక్రమంగా లేని ఫలితంగా ఓవైపు రక్తహీనత లాంటి సమస్యలు, మరోవైపున అధిక బరువు/ఊబకాయం సమస్యలతో బాధపడుతున్నారు. దేశంలో 21 శాతం మహిళలు, 19 శాతం పురుషులు అధిక బరువు/ఊబకాయ సమస్యతో బాధపడుతున్నారని ఎన్.ఎఫ్.హెచ్.ఎస్-4 సర్వే నివేదిక చెబుతోంది. మన రాష్ట్రంలో 19 శాతం మహిళలు, 12.1 శాతం పురుషులు ఈ అధిక బరువు సమస్య కారణంగా జీవనశైలి వ్యాధులైన సుగర్, బి.పి, కేన్సర్, బ్రెయిన్ స్ట్రోక్ (పక్షవాతం)లకు గురవుతున్నారు. కరోనా మహమ్మారి కారణంగా ఆరోగ్యంపట్ల ఆందోళన చెందుతున్న ప్రస్తుత తరుణంలో ప్రజలంతా తమ ఆహారపు అలవాట్లలో మార్పులు చేసుకోవాలని ఐ.సి.ఎం.ఆర్ చెబుతోంది. ఐ.సి.ఎం.ఆర్ విడుదల చేసిన మార్గదర్శకాల ప్రకారం మనం 'ప్రతి రోజూ పళ్ళెంలో' చిరుధాన్యాలు 270 గ్రాములు (20 గ్రాముల ప్రొటీన్లు), పప్పుదినుసులు 90 గ్రాములు (ప్రొటీన్లు 21 గ్రాములు), పాలు, పెరుగు 300 గ్రాములు (ప్రొటీన్లు 10 గ్రాములు), కూరగాయలు 300 గ్రాములు (ప్రొటీన్లు 4 గ్రాములు), పండ్లు 100 గ్రాములు (ప్రొటీన్లు 1 శాతం) ఎండు ఫలాలు (ప్రొటీన్లు 4 గ్రాములు), కొవ్వు, నూనెలు 27 గ్రాములు ఉండే విధంగా చూసుకోవాలి. దీనివల్ల శరీరానికి సమతుల ఆహారం అంది, రోగనిరోధక శక్తి పెరిగి ఇన్ఫెక్షన్లను తట్టుకునే సామర్థ్యం వృద్ధి చెందుతుంది. మన శరీరంలో వ్యాధి నిరోధక శక్తిని సహజసిద్ధంగా ఆహారం ద్వారా పెంచుకోవటం ఒక్కటే ఈ వైరస్ నుంచి మనల్ని మనం రక్షించుకునే ఏకైక మార్గం. మన శరీరంలో తెల్ల, ఎర్ర రక్తకణాలు ఉంటాయి. ఎర్ర రక్తకణాలు మన శరీరంలో శక్తిని (హిమోగ్లోబిన్) అందిస్తాయి. తెల్ల రక్తకణాలు శరీరంలోకి ఎటువంటి వైరస్‌లు, బాక్టీరియా ప్రవేశించి అనారోగ్యానికి గురిచేయకుండా నిరంతరం రక్షణ కవచంలా పని చేస్తాయి. మనం బలవర్ధక, సమతుల ఆహారం తీసుకొనటం ద్వారా తెల్ల రక్తకణాలు బాగా వృద్ధి చెంది, రోగ నిరోధక వ్యవస్థ బలపడి,కరోనా వైరస్ నుంచి రక్షించుకునేందుకు ఉపయోగపడుతుంది. ఇంకా మన శరీరంలో రోగ నిరోధక వ్యవస్థను సహజసిద్ధంగా పెంచుకునేందుకు ప్రతి రోజూ కనీసం అరగంట అయినా శారీరక వ్యాయామంతో పాటు, అన్ని పోషక విలువలు గల ఆహారం అంటే కార్బొహైడ్రేట్లు, ప్రొటీన్లు, విటమిన్లు, ఖనిజ లవణాలు,జింక్, కాల్షియం, పొటాషియం, సిలీనియం, ఫోలిక్ యాసిడ్ లాంటి సూక్ష్మ పోషక పదార్థాలు అధికంగా ఉండే ఆహార పదార్థాలు ప్రతి రోజూ తీసుకోవాలని ఐ.సి.ఎం.ఆర్ సూచిస్తోంది. ప్రతి రోజూ యోగా, ప్రాణాయామం చేయటం ద్వారా శరీరంలో ఆక్సిజన్ స్థాయి పెరుగుతుంది. అన్ని అవయవాలకు రక్త ప్రసరణ సక్రమంగా జరుగుతుంది. అలాగే, బియ్యం, గోధుమలతోపాటు, మొక్కజొన్న, జొన్నలు, సజ్జలు, రాగులు లాంటి తృణ ధాన్యాలు కూడా తరచూ తీసుకొంటూ ఉండాలి. బియ్యం, గోధుమలకు ప్రత్యామ్నాయంగా కొర్రలు, సామలు, ఆండుకొర్రలు, ఊదలు, అరికలు లాంటి సిరి ధాన్యాలను తీసుకునేందుకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి. పొట్టులేని ఈ ధాన్యాల వలన శరీరానికి తగిన శక్తిని ఇవ్వటమే కాకుండా, పీచు శాతం ఎక్కువ ఉండటం మూలంగా త్వరగా జీర్ణం అవుతాయి. అంతేకాకుండా, అనేక సూక్ష్మ పోషక పదార్థాలు శరీరానికి అందుతాయి. దీర్ఘకాలంలో జీవనశైలి వ్యాధులు రాకుండా చేస్తాయి. రోజుకు కనీసం 8 గ్లాసుల పరిశుభ్రమైన గోరువెచ్చని వేడి నీరు త్రాగటం అలవాటు చేసుకోవాలి. శరీరానికి ఎండ తగిలేలా ఉదయం లేదా సాయంత్రం కనీసం అరగంట అయినా నడవటం వలన 'డి విటమిన్' లభిస్తుంది. ఉప్పు వాడకం బాగా తగ్గించాలి. వంట నూనెలను తరచూ మారుస్తూ ఉండాలి. 'సి విటమిన్' ఎక్కువగా ఉండే నిమ్మ, నారింజ, బత్తాయి, కమలా ఫలం, జామ లాంటి పండ్లలో ఏదో ఒకటి ప్రతి రోజూ తినాలి. అన్నింటికీమించి మద్యపానం, ధూమపానం, గుట్కా నమలటం లాంటి దురలవాట్లకు దూరంగా ఉండాలి. పైన పేర్కొన్న విధంగా రోజూ మంచి పౌష్టికాహారం తీసుకుంటూ, క్రమం తప్పకుండా శారీరక వ్యాయామం చేస్తూ ఉంటే మన శరీరంలో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. దీని వలన ఒక్క కరోనానే కాదు ఏ అనారోగ్యాలు మన దరి చేరవు. మన ఆరోగ్యం మన చేతలలోనే ఉంది. మనం (ప్రజలు) ఆరోగ్యంగా ఉంటేనే విధులను సక్రమంగా నిర్వహించగలం. ఉత్పాదక కార్యకలాపాలలో పాల్గొనగలం. దేశ ప్రగతికి మన వంతు సహకారాన్ని అందించగలం. కొవిడ్-19 వైరస్ విజృంభిస్తున్న ఈ తరుణంలో ఆహారానికి మించిన ఔషదం లేదని ప్రజలంతా గుర్తించాలి. ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అన్నట్లు ప్రతి రోజూ పౌష్టికాహారాన్ని తీసుకుంటూ, శరీరంలో రోగనిరోధక వ్యవస్థను పెంచుకొని సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని, దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆశిద్దామని తెలిపారు.

కార్మికులందరికీ కనీస వేతనం ఇవ్వాలి

రామన్నపేట నేటిదాత్రి: యాదాద్రి జిల్లాకార్మికులందరికీ కనీస వేతనం 21 వేలు ఇవ్వాలని స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించాలని, మామిడి వెంకట్ రెడ్డి సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కోరారు. ఫీల్డ్ అసిస్టెంట్ ను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని,ఉపాధి హామీ పథకాన్ని బలోపేతం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. స్కీం వర్కర్ల సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైంది, ప్రజా ఆరోగ్య వ్యవస్థను ఆరోగ్య మౌలిక వసతులు వైద్య సౌకర్యాలు కల్పించాలని, స్కీమ్ వర్కర్స్ లను క్రమబద్ధీకరించాలని, నెలకు కనీసం వేతనం 21,000 ఇవ్వాలని పెన్షన్ నెలకు 10,000 చెల్లించాలని, ఈఎస్ఐ ప్రావిడెంట్ ఫండ్ సౌకర్యం కల్పించాలని, మధ్యాహ్న భోజన కార్మికులకు వేసవి సెలవులు తో పాటు మిగతా సెలవులు కూడా ఇవ్వాలని, కేంద్రీకృత వంటశాలలు రద్దు చేయాలని,స్కీమ్ వర్కర్స్ కు రక్షణ పరికరాలు కల్పించాలని, ముందు భాగంలో నిలబడి పని చేసినా స్కీమ్ వర్కర్లకు 50 లక్షల ఇన్సురెన్సు కల్పించాలని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడులను ఉపసంహరించుకోవాలని ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని ప్రైవేటీకరణ ప్రతిపాదనలను ఉపసంహరించుకోవాలి మధ్యాహ్న భోజన కార్మికులకు పెరుగుతున్న ధరలకు అనుకూలంగా వేతనాలు పెంచాలనిడిమాండ్ చెశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు గుండాల బిక్షం, వనం ఉపేందర్, కందుల హనుమంతు, విజయ భాస్కర్, పిట్టల శ్రీనివాస్, జింకల శంకరయ్య, బాబు రాములమ్మ, జింక లింగయ్య,తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయునికి ఘనంగా సన్మానం

చెన్నారావుపేట-నేటిధాత్రి: మండలంలోని గురిజాల జిల్లా పరిషత్ పాఠశాలలో పనిచే స్తున్న హిందీ పండిట్ ఉపాధ్యాయుడు ముజీబ్ ను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ హైదరాబాద్ లో పనిచేస్తున్న సైంటిస్ట్ దౌడ్ రాంబాబు మాట్లాడుతూ దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుంది అంటే ఉపాధ్యాయుల పాత్ర ఎంతో ఉన్నది అని అందుకే గురు గురు బ్రహ్మ గురు విష్ణు గురు దేవో మహేశ్వర అని గురువు ని దేవునితో సంబోధించి నారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బండారి రమేష్ శ్రీలత దౌడు భాస్కర్ అల్లి రవి గజ్జి రాజు చిన్న పెల్లి నరసింగం మెట్టు రమేష్ పత్రి కుమార్ స్వామి గణ పాక నరసయ్య నామాల రామయ్య ఆ శోధ న రి సింగం కె క్కర్ ల. రవి పత్రిరి అశోక్ నర్ర కుమారస్వామి బండారి మల్లయ్య నామాల అశోక్ మండల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు

కేసిఆర్‌కి పాలాభిషేకం

కూకట్పల్లి నేటి ధాత్రి :గ్రేటర్ హైదరాబాద్ మహానగర అభివృద్ధికి 5వేల కోట్లు నిధులు కేటాయించినందుకు, 3866 కోట్లతో మురుగు నీటిశుద్ధి, జిహె చ్ఎంసి వెలువల, ఓఆర్ ఆర్ లోపల ఉన్న పురపాలక సంఘాలకు, గ్రామ పంచాయ తీల్లో తాగునీటి సరఫరాకు 1200 కోట్లు ప్రభుత్వం మంజూరు చేసినందుకు మాధవరం కాలనీ కార్పొరేటర్ కార్యాలయం దగ్గర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగా రావు, ఈ సందర్భంగా కార్పొరేటర్ రోజదేవి మాట్లాడుతూ. చరిత్రలో ఏ ప్రభుత్వం హైదరాబాద్ నగరానికి ఎంత భారీ ఎత్తున నిధులు ఇవ్వలేదు. హైదరాబాద్ నగరానికి రానున్న 15 ఏళ్ల భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా 3866 కోట్లను మంజూరు చేయడం హర్షించదగ్గ విషయమని అన్నా రు. హైదరాబాద్ శివారు ప్రాంతాల్లో కూడా తాగునీరు అందించేందుకు 1200 కోట్లను మంజూరు చేయడం. ఓఆర్ఆర్ లోపలి భాగంలో ఉన్న మున్సిపాలిటీలు, నగర పాలక సంస్థల ప్రజలు మంచినీటి సమ స్యలను పరిష్కారానికి కృషి చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ రంగారావు, డివిజన్ అధ్యక్షుడు సంజీవ్ రెడ్డి, మోజెస్, అంజనేయులు,సాలయ్య, శ్రావణి రెడ్డి, చంద్రశేఖర్, సాయిబాబా, మురళి, రామారావు, స్వరూప, రోజా లక్ష్మి,కు మారి, రమణారెడ్డి, వెంకటేష్, చంద్ర మోహన్ సాగర్, వెంకట్ రెడ్డి, రాఘవులు, సత్యనారాయ, శ్రీనివాస్, దేవి,శిరీష, నాగలక్ష్మి మాధవి తదితరులు పాల్గొన్నారు. కేసీఆర్ కు పాలాభిషేకం చేస్తున్న మాధవరం రోజా దేవి.

టిఆర్ఎస్ పార్టీ గ్రామ సెల్ల ఎన్నిక

నేటిదాత్రి మొగుళ్లపల్లి:టిఎస్సీ సెల్ అధ్యక్షుడు టిబీసీ సెల్ అధ్యక్షుడు మండలంలోని పోతుగల్ గ్రామంలో మండల పార్టీ అధ్యక్షుడు బల్గూరి తిరుపతిరావు ఆదేశాల మేరకు టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు రేణుకుంట్ల చందర్ ఆధ్వర్యంలో ఎస్సీ సెల్ రేణుకుంట్ల రాజయ్య ఉపాధ్యక్షుడు రేణుకుంట్ల రవి మరియు బి సి సెల్ బొల్లేపల్లి రవి ఉపాధ్యక్షుడు తిప్పరవేని కిరణ్ లను ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో లో అధ్యక్షుడు మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ కోసం కష్టపడి కృషి చేయాలి అని తెలియజేస్తూ ఎస్సీ బిసి సెల్స్ అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వీరన్న మాజీ సర్పంచ్ వీరన్న వార్డ్ మెంబర్ రేణుకుంట్ల బద్రీనాథ్ స్వామి రాజు గ్రామ ప్రజలు పెద్దలు పాల్గొన్నారు.

గర్భిణీ స్త్రీలకు శ్రీ మంతాలు

రామన్నపేట నేటిధాత్రి: యాదాద్రి జిల్లా పోషణ అభియాన్ మాసం సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలోని జి ఆర్ ఎమ్ ఫంక్షన్ హాల్ లో రామన్నపేట పట్టణ కేంద్రానికి చెందిన 56 గర్భిణీ స్త్రీలకు సర్పంచ్ గో దాసు శిరీష పృథ్వీరాజ్ శ్రీమంతాల కార్యక్రమం నిర్వహించి వారికి ఒక సారీ ,ఐదు రకాల పండ్లు అందజేశారు.. సి డి పి ఓ, ఎసి డి పి ఓ ,సూపర్వైజర్ ,అంగన్వాడి టీచర్ల సేవలను గుర్తించి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎంపీపీ కన్నెబోయిన జ్యోతి బలరాం, జెడ్ పి టి సి పున్న లక్ష్మి జగన్మోహన్, సి డి పి ఓ శాగంటి శైలజ లు మాట్లాడుతూ... పోషకాహారం కలిగిన పండ్లు, కూరగాయలను, ఆకుకూరలను ఎక్కువగా వినియోగించుకోవాలని కోరారు.. అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్ల సూచనలను సలహాలు పాటించాలని తెలిపారు. వైద్యులు తెలిపిన ప్రకారం మందులను వాడాలని వారు కోరారు.. ప్రభుత్వం గర్భిణీ స్త్రీలకు అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పోషణ లోపం లేని సమాజాన్ని నిర్మించుకుందాం అని వారు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.. రామన్నపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి వైద్యురాలు డాక్టర్ పారిజాత ,డాక్టర్ లక్ష్మీ లు మాట్లాడుతూ... ప్రతి బుధవారం గర్భిణీ స్త్రీలకు ప్రత్యేకంగా పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.. తల్లిపాల ఆవశ్యకత గురించి వివరించారు... అంగన్వాడీ టీచర్లు ఏర్పాటుచేసిన పోషక పదార్థాలతో తయారు చేసిన ఆహారాన్ని గర్భిణీ స్త్రీలకు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ సి డి పి ఓ మిర్జా సమీరా, సూపర్వైజర్ నజీమ్ ఉనిసా, మాజీ ఎంపిటిసి సాల్వే రోజా లింగం,అంగన్వాడీ టీచర్లు గురుకులలిత, బోయపల్లి మన్నెమ్మ, కోట ప్రవీణ, మేడి లలిత, మేడి పుష్ప, గాదె రేణుక, మామిడ్ల సువర్ణ, వార్డు సభ్యులు జ్యోతి ప్రవీణ్, జహీరా బేగం, బిపాషా నాసర్, లవణం రాధిక రాము, కొమ్ము సుస్మిత శేఖర్, ఏటేలి సునీత శ్రీనివాస్, వాసవి వనిత క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు కొంపల్లి సుమలత, తడకమళ్ళ సంపూర్ణ, గీత, ఇందు, మీనమ్మ, నర్ర సుజాత, ధర్మ లీల తదితరులు పాల్గొన్నారు...

పూసల కులాన్ని డిఎన్‌టి లో చేర్చాలి

జనగామ: నేటిధాత్రి, పూసల కులాన్ని సంచారజాతుల లో చేర్చి వెంటనే కేంద్రానికి నివేదిక పంపడంతో పాటు వివిధ రకాల డిమాండ్లతో ఈరోజు జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట పూసల కుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో మూడవ రోజు రిలే నిరాహార దీక్షలు ప్రారంభమయ్యాయి.రాష్ట్ర హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఈ దీక్షలు మొదలు కాగా తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత పోరాటం పేరుతో కులం సంఘాలు మొదలు పెట్టడం ఇదే మొదలు. ఈ సందర్భంగా బచ్చన్నపేట పూసల సంఘం అధ్యక్ష మరియు కార్యదర్శి గుంటుపల్లి పరమేశ్వర్,హరిరాము గౌరవ సలహాదారు గుంటిపల్లి మల్లికార్జున్ ఆధ్వర్యంలో రిలే దీక్ష పోస్టర్ ను విడుదల చేసి తమ న్యాయమైన హక్కులను తమకు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 3 వ రోజు రిలే నిరాహారదీక్షలు ప్రారంబించి మాట్లాడుతున్న రాష్ట్ర సంఘం కార్యనిర్వాహక అధ్యక్షుడు గుడ్ల సమ్మన్నరాష్ట్ర, పూసల సంఘం సంయుక్త కార్యదర్శి పగిడిపల్లి చంద్రమౌళి మాట్లాడుతూ తెలంగాణ వస్తే అన్ని వర్గాల వారికి న్యాయం జరుగుతుందని భావించి ఉద్యమంలో పాల్గొన్న ప్రతి తెలంగాణ పౌర సమాజానికి ఆశపడ్డ వల్ల నోట్లో మట్టి పడుతుందని అన్నారు. కేవలం ఓట్లు ఉన్నవాళ్లకి నోట్లు పంచుతున్నారని, నాయకులు ఉన్న వాళ్ళకి న్యాయం చేస్తున్నారని పబ్లిక్ బాగా ఉన్న వాళ్ళకి పథకాలు పెడుతున్నారని జనాభా,కులం,భూమి, ఓట్లు,సీట్లు పిల్లలకే అన్ని ఇస్తున్నారని ఏమి లేని సంచార జాతులకు ఏది ఇవ్వరా అని ఆయన ప్రశ్నించారు. తరతరాలుగా పూసల కులం సంచారజాతి చెందిందని గతంలో అనేక కమిటీలు కమిషన్లు తెలియజేసిన అవేమీ పట్టించుకోకుండా ప్రభుత్వం పూసల కులం పై కక్ష కట్టిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు డి.యన్.టి కమిషన్కు సమగ్ర కుటుంబ సర్వే లో పేర్కొన్న సంచారుల వివరాలు ఇచ్చారు జస్టిస్ రోహిణి కమిటీ ఓబిసి వర్గీకరణ చేస్తున్న సందర్భంలో మా గురించి ఇంతవరకు తెలియకపోవడం శోచనీయం ఎన్నోసార్లు ప్రభుత్వ పెద్దలకు దరఖాస్తులు ఇచ్చి దండాలు పెట్టినా మాకు ఏ మాత్రం కూడా న్యాయం జరగడం లేదు అందుకే ఈరోజు నుంచి ప్రజాక్షేత్రంలోకి వచ్చి న్యాయం చేయమని దీక్షలు మొదలు పెట్టినా ప్రభుత్వం ఇప్పటికైనా మాకు తగిన న్యాయం చేయాలని నిధులు ఇచ్చి ఆదుకోవాలని ప్రత్యేక పూసల బంధు పథకం పెట్టాలని మా వివరాలను కేంద్రానికి తెలియజేసి ఈ రాష్ట్రంలో న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాల్ నారాయణ, పన్నీరు రవి, పన్నీరు యాకలక్ష్మి పన్నీరు జమున, బచ్చన్నపెట మండల నాయకులు గుంటుపల్లి సత్యనారాయణ, గుంటుపల్లి శ్రీనివాస్, హరి ప్రసాద్,కోనేటి రాములు, గుంటిపల్లి శోభన్,నవీన్, అంజి,అనిల్ బాబు, సంపత్, దుర్గేష్ రాములు పాల్గొన్నారు.

ఆశా వర్కర్స్,అంగన్వాడీల ర్యాలీ

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేటిధాత్రి:, గుండాల :మండలం లో శుక్రవారం ఆశా వర్కర్లు అంగన్వాడీ కార్యకర్తలు స్కీమ్ వర్కర్స్ గా పనిచేస్తున్న కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ కనీన వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు ముందు వరుసలో డ్యూటీ లో నిర్వహిస్తున్న కార్మికులకు ప్రాధాన్యతనిస్తూ ఉచితంగా సార్వత్రిక వ్యాక్సినేన్ కార్యక్రమం చేపట్టాలని వ్యాఖ్యనించారు వాక్సినేషన్ వేగవంతం చేసి ప్రభుత్వ నియమాలను అనుసరించి నిర్ధారిత కాలపరిమితిలో ని సార్వత్రిక ఉచిత వాక్సినేషన్ పూర్తిచేయాలని మాకు కనీస వేతనం 21 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు మా అందరికీ ఉద్యోగాలతో సమాన పని చేస్తున్నామని మాకు చాలీచాలని వేతనాలు ఇస్తున్నారని సర్వే లు ఆన్లైన్లో చేస్తున్నామన్నారు, మా డిమాండ్ల సాధన కోసం ఈ శుక్రవారం ఆందోళన కార్యక్రమం చేశారు మా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు అంగన్వాడీ డిమాండ్స్ అంగన్వాడీలను టేకులపల్లి ప్రాజెక్టు నుండి ఇల్లందు ప్రాజెక్టుకు మార్చాలా బి ఎల్ ఓ పని చేస్తున్నాము కానీ పారితోషికం ఇవ్వడం లేదు మాకు పని ఒత్తిడి ఉంది కావున బి ఎల్ ఓ డ్యూటీ నుండి మమ్మల్ని మినహాయించాలి పోషణ ట్రాకర్ పనిని సూపర్వైజర్ తో చేయించాలి రేషన్ సెంటర్ కు నేరుగా సరఫరా చేయాలి ఈ ర్యాలీలో పాల్గొన్న వారు అబ్దుల్ సి ఐ టి యు ఇల్లందు ప్రాంతీయ కన్వీనర్ చీమల రమణ జిల్లా కార్యదర్శి సుల్తానా ఎం డి ఎం జిల్లా కార్యదర్శి రాధా కాజా జిల్లా నాయకురాలు,ఆశాలు వజ్ర సుశీల,రమాదేవి,సరోజ,అంగన్వాడీలు పాయం సారమ్మ,పద్మ,ధనమ్మ, సుశీల,మధ్యాహ్న భోజన పథకం నజీమా, తాటి చంద్రమ్మ, ఐకెపి వివో ఏ అధ్యక్షులు ఈ సం బొమ్మయ్య,కార్యదర్శి కాంతారావు,కోశాధికారి జిమిడి సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు

కేమ్యాక్స్ సభ్యురాలికి ఉచిత వైద్యం

హనుమకొండ జిల్లా నేటిధాత్రి:కాకతీయ మ్యూచువల్ ఎయిడెడ్ కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ చైర్మన్ డాక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ కేమ్యాక్స్ సభ్యురాలు మల్లికాంబకు రామకృష్ణ హాస్పిటల్ లో ఉచితంగా మందులు ఇవ్వడం జరిగిందన్నారు. కేమ్యాక్స్ లో ఉన్న ప్రతి ఒక్క సభ్యున్ని అన్ని రకాలుగా ఆదుకుంటామని అన్నారు. సభ్యులకు ప్రతి నెల ఉచిత బీపీ, షుగర్ పరీక్షలు చేయడం జరుగుతుందన్నారు. ఆరోగ్య పరంగా అన్ని రకాల వైద్య నిపుణులతో కన్సల్టేషన్ తో మంచి ఆరోగ్యము ప్రతి సభ్యునికి ఇవ్వడం మన బాధ్యత అన్నారు .

ఏకగ్రీవంగా ఉపాధ్యక్షుడు రవి ఎన్నిక

గూడూరు మండల నేటిధాత్రి:కేంద్రంలోని ఉపాధ్యక్ష పదవిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది కోడి రవి మండలంలోని అన్ని ప్రాంతాల వారిని కలుపుకొని పోయి టిఆర్ఎస్ పార్టీ తరపు నుండి ఎన్నో పనులు చక్క పెట్టుకుంటూ మంచి రాజకీయ నాయకుడిగా ఎదగడమే కాకుండా ఇదివరకు గూడూరు మండలంలో టిఆర్ఎస్ పార్టీ తరపు నుండి యూత్ అధ్యక్షుడిగా ఎన్నుకోవడం జరిగింది ఉపాధ్యక్ష పదవిని చేజిక్కించుకున్నాడు లక్ష్మీపురం విలేజ్ ఎంపీటీసీగా పోటీ చేయడం అదేవిధంగా లక్ష్మీపురం గ్రామానికి పార్టీ నాయకుడిగా తనవంతు ఎన్నో సహాయ సహకారాలు అందించడమే కాకుండా గ్రామానికి పలు అభివృద్ధి కార్యక్రమాలు కూడా చేపట్టడం జరుగుతుంది రోడ్లు డ్రైనేజీ వంటి సి సి పనులు మనసున్న మహారాజు మండల యూత్ అధ్యక్షుడు కోడి రవి ని ఎమ్మెల్యే ఈరోజు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది మండల ప్రజలు కూడా ఎంతో ఆనందం వ్యక్తం చేశారు టిఆర్ఎస్ పార్టీ గాని గూడూరు మండల ప్రజలకు గాని తను ఎల్ల వేళలా సహాయ సహకారాలు అందిస్తానని మాట్లాడడం జరిగింది

నూరు శాతం వాక్సిన్ పూర్తి

కొడకండ్ల: జనగామ నేటిధాత్రి:**మండలంలోని గిర్నితండలో 100% వాక్సినేషన్ పూర్తి కావడంతో గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు, అధికారులు హర్షం వ్యక్తం చేశారు.** ఈ సందర్భంగా యంపిఓ హరిప్రసాద్ మాట్లాడుతూ గ్రామంలో 100 శాతం వాక్సిన్ పూర్తి అయినది అన్నారు. కరోన మహమ్మారి నుండి మనల్ని మనం కాపాడుకోవడం కోసం వాక్సిన్ తప్పనిసరి కావున గిర్ని తండా గ్రామాన్ని అదర్శం గా తీసుకోవాలని అన్నారు.సర్పంచ్ రాజ్ కుమార్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు, ప్రజా ప్రతినిధులు సహకరించడం వల్లనే 100 శాతం వాక్సిన్ పూర్తి చేశామని అన్నారు..ఈ కార్యక్రమంలో జిసిసి మాజీ చైర్మన్ గాంధీ నాయక్,మెడికల్ ఆఫీసర్ విష్ణు, కిషన్,గోపి,హేమని,రవి,సురేష్,ఎఎన్ యం కల్యాణి, ఐసిడిఎస్ సూపర్ వైజర్ రుఖాన్సీ, కార్య దర్శి,ఆశ,అంగన్వాడీ కార్యకర్తలుమరియు మల్లేష్,సందీప్, సురా పాల్గొన్నారు.

సాగుపై అవగాహన సదస్సు

ధర్మసాగర్, నేటిధాత్రి:యాసంగి నియంత్రణ సాగుపై రైతులకు అవగాహన సదస్సును శుక్రవారం రైతు వేదిక భవనాలలో నిర్వహించారు. వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో మండలం లోని ధర్మసాగర్, పెద్దపెండ్యాల, ఎలుకుర్తి, నారాయణ గిరి, రాయగూడెం రైతు వేదిక భవనాలలో సమావేశాలను నిర్వహించి అవగాహనను కల్పించారు. ఈ సదస్సు లో రైతులకి ఈ యాసంగి నుండి బోర్లు, బావుల కింద వరి సాగు తగ్గించి అధిక డిమాండ్ ఉన్న పంటలు అయిన పప్పు దినుసులు పెసర, మినుము, శనగలు, నూనె గింజలు అయిన పల్లికాయ ,నువ్వులు , ప్రొద్దు తిరుగు సాగు చేసి అధిక దిగుబడులు పొందే నూతన వ్యవసాయ సాంకేతిక సాగు పద్ధతులతో పాటు నూతన పంట రకాలు, అధిక దిగుబడులు ఇచ్చే వంగడాల గూర్చి రైతులకి వివరించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త మధు, మండల వ్యవసాయ అధికారి పద్మ, ఏఈవో పవన్ కల్యాన్, పెద్దపెండ్యాల గ్రామ సర్పంచ్ ఆకారపు అన్నమ్మ, మల్లకపల్లి గ్రామ సర్పంచ్ మునిగెల రాజు, ఎంపీటీసీ ఆకరాపు నాగయ్య, కరుణాకర్ రెడ్డి, రైతు బంధు సమితి కో ఆర్డినటర్ నిమ్మ రాజి రెడ్డి, ఉప సర్పంచ్ శివాకర్ రెడ్డి, రైతు బంధు సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

జి డి ఎల్ వన్ చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుస్తుల పంపిణీ

గుండాల నేటిధాత్రి:జి డి ఎల్ వన్ చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుస్తుల పంపిణీ ఈరోజు మండలం లో నాలుగు పాఠశాలలకు చైతన్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో డోగి పర్తి నిహాల్ పుట్టిన రోజును పురస్కరించుకొని వారి తల్లిదండ్రులు శ్రీమతి సిరి నాగరాజు వందమంది పాఠశాల విద్యార్థులకు దుస్తులు మరియు చెప్పులు అందించారు మారుమూల ఏజెన్సీ ఏరియా లో చేతన ఫౌండేషన్ చేస్తున్న సేవలను నాగరాజు గారు స్పందించి వారి కుమారుడు జన్మదినాన్ని పురస్కరించుకొని ఈ కార్యక్రమానికి దాతగా వ్యవహరించారు ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు నిహాల్ కి జన్మదిన శుభాకాంక్షలు మరియు యు.పి.ఎ ఫౌండేషన్ కు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు వెంకటేశ్వరరావు వెనిగండ్ల, షేక్ రషీద్ ముఖ్య సత్తు లాల్ పాల్గొన్నారు

ఉపాధ్యాయునికి ఘన సన్మానం

నర్సంపేట, నేటిధాత్రి :నర్సంపేట మండలంలోని గురిజాల జిల్లా పరిషత్ పాఠశాలలో పనిచేస్తున్న హిందీ పండిట్ ఉపాధ్యాయుడు ముజీబ్ ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎన్నికైన సందర్భంగా గ్రామస్తులు ఆయనను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా హైదరాబాద్ డిఆర్డిఓ సైంటిస్ట్ దౌడ్ రాంబాబు మాట్లాడుతూ దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుంది అంటే ఉపాధ్యాయుల పాత్ర ఎంతో ఉన్నదని అందుకే గురు గురు బ్రహ్మ గురు విష్ణు గురు దేవో మహేశ్వర అని గురువు ని దేవునితో సంబోధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బండారి రమేష్ శ్రీలత ,దౌడు భాస్కర్, అల్లి రవి, గజ్జి రాజు, చిన్నపెల్లి నరసింగం, మెట్టు రమేష్, పత్రి కుమారస్వామి, గణపాక నర్సయ్య, నామాల రామయ్య, ఆశోధ నర్సింగం, రవి , అశోక్, నర్ర కుమారస్వామి, బండారి మల్లయ్య, నామాల అశోక్, మండల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐ ,కానిస్టేబుల్ ఉచిత శిక్షణ

సుబేదారి హనుమకొండ జిల్లా నేటిధాత్రి: బిసి స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో శుక్రవారం ఎస్సై, కానిస్టేబుల్ ఉచిత శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. 60 రోజుల పాటు నిర్వహించే ఉచిత శిక్షణకు వరంగల్, హనుమకొండ, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్ జిల్లాలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు హాజరయ్యారు .ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా మామునూరు పోలీసు శిక్షణ కేంద్రం డిఎస్పి శ్రీనివాస్ హాజరయ్యారు . డి.ఎస్.పి శ్రీనివాస్ మాట్లాడుతూ నిరుద్యోగ యువతీ ,యువకుల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిసి స్టడీ సర్కిల్ డైరెక్టర్ ఎం పి వి ప్రసాద్ మరియు సిబ్బంది ,తదితరులు హాజరయ్యారు.

పంటల పై అవగాహన కార్యక్రమం

నడికూడ నేటి ధాత్రి: మండల కేంద్రంలో రైతు వేదికలో అగ్రికల్చర్ ఆఫీసర్లు వరికి ప్రత్యామ్నాయంగా మిగతా పంటల గురించి గ్రామ సర్పంచ్ ఊర రవీందర్ రావు అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఏడీఏ మాట్లాడుతూ రైతులు వరికి బదులు మిగతా ఆహార పంటలు ,పప్పు దినుసులు వైపు రైతులు ఆలో చించాలని అన్నారు.తర్వాత సర్పంచ్ రవీందర్ రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులు సంఘటితం కావడం కోసం రైతు వేదికలు నిర్మించడం జరిగింది.అలాగే రైతు భీమా అనేది దేశంలోనే ఎక్కడా లేని పథకం అని కొనియాడారు.అలాగే గత సంవత్సరం వివిధ కారణాలతో మరణించిన రైతులకు రైతు భీమా ద్వారా నడికూడ గ్రామంలో 6 గురికి వారు చనిపోయిన 15 రోజులలోనే వారి కుటుంబ సభ్యుల అకౌంట్లో రైతు భీమా డబ్బులు 5 లక్షల రూపాయలు జమ కావడం జరిగింది.ఇలా రైతు కుటుంబాలు రోడ్డున పడకుండా మన ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ రవీందర్ ,ఏఈవో రాకేష్,నడికూడ ఎంపీటీసీ అప్పం చేరాలు, చౌటుపర్తి సర్పంచ్ కృష్ణమూర్తి,రైతు కోఆర్డినేటర్ నారగాని ఐలయ్య,రైతు సమన్వయ సమితి సభ్యులు శ్రీధర్ రావు,రాజయ్య,వార్డ్ మెంబెర్ దుప్పటి మొగిళి,తెరాస గ్రామ కమిటీ అధ్యక్షుడు నారగాని శ్రీనివాస్ ,ప్రధాన కార్యదర్శి రావుల కిషన్,నెవరుగొమ్ముల ప్రభాకర్ రావు,నెవరుగొమ్ముల రవీందర్ రావు,బియ్యాల ప్రశాంత్, రాజు ,గ్రామస్తులు తదితరులుపాల్గొన్నారు.

వరద బాధితులకు ఆర్థిక చేయూత

కరీంనగర్ జిల్లా,జమ్మికుంట,నేటిధాత్రి: ఇటీవల కురిసిన భారీ వర్షాలతో జమ్మికుంట పట్టణంలోని వివిధ వార్డులోని పలు వీధులలోకి నీరు చేరి తీవ్ర నష్టం వాటిల్లిన విషయం విధితమే... ప్రభుత్వం స్పందించి సదరు కుటుంబాల నష్టం పై అంచనా వేయగా.. ఒక్కొక్క కుటుంబానికి 3800 రూపాయల చెక్కును 32 కుటుంబాలకు ఒక లక్ష 21 వేల 600 రూపాయల చెక్కులను, 20 కిలోల బియ్యం కూపన్లు శుక్రవారం జమ్మికుంట పట్టణంలోని 26వ వార్డులో అందజేశారు. ఈ సందర్భంగా పురపాలక సంఘం చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్ రావు మాట్లాడుతూ, ప్రజలకు ఏ కష్టం వచ్చినా వెంటనే స్పందించి న్యాయం చేసే గొప్ప నేత కేసీఆర్ అన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన కుటుంబాలకు ప్రభుత్వ పక్షాన సహాయం అందించడం జరిగిందన్నారు. జమ్మికుంట పట్టణం పట్ల ఈటల రాజేందర్ ఒక ప్రణాళిక లేకుండా భవిష్యత్ అవసరాలను దృష్టి పెట్టకుండా గాలికొదిలేయడంతో ఈ పరిస్థితి వచ్చిందన్నారు. రానున్న రోజుల్లో ఒక పక్కా మాస్టర్ ప్లాన్ రూపొందించి ప్రజలకు ఇలాంటి ఇబ్బంది పునరావృతం కాకుండా చూస్తామన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు అండగా నిలుస్తుందని, ప్రజలకు సేవ చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో టీఆర్ఎస్ అభ్యర్థి గెల్లు శ్రీనివాస్ యాదవ్ కు మద్దతుగా నిలిచి, అఖండ విజయాన్నందించాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ దిడ్డి రాము, మున్సిపల్ కమీషనర్ సుమన్, తాసిల్దార్ సోలిపురం రాజు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ తాటి శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

భారత్‌బంద్‌ను విజయవంతం చేయాలి

వరంగల్ నేటిధాత్రి:నల్ల చట్టాల రద్దు కోసం 19అఖిల పక్ష పార్టీల అధ్వర్యంలో ఈనెల 27వ తేదిన దేశవ్యాప్తంగా తలపెట్టిన భారత్ బంద్‌ను విజయవంతం చేయాలని వీసీసీ కార్యదర్శి, జిల్లా మైనార్టీ అధ్యక్షుడు మహ్మద్ అయూబ్ పిలుపునిచ్చారు. పోచమ్మ మైదాన్‌లోని అబ్బూస్ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈసందర్భంగా అఖిల పక్ష పార్టీల నేతలు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రజావ్యతిరేక విధానాలతో పాటు కార్పొరేట్ సంస్థలకు వత్తాసు పలుకుతూ రైతుల ప్రయోజనాలను బలిచేసే చట్టాల అమలును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. బంద్‌లో భాగంగా తూర్పులోని వ్యాపార, వాణిజ్య సంస్థలు, సినిమా హాల్, వ్యవసాయ, వెజిటబుల్ మార్కెట్‌లు బంద్‌కు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిరంకుశ పాలనలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వరంగ ఆస్తులను అమ్మకానికి పెట్టడం సిగ్గు చేటన్నారు. ఈ సీపీఐ మేకల రవి, న్యూడెమోక్రసీ రాజు, నుండి వలీవుల్లా ఖాద్రీ.ఖీళ్కు నుండి చిలువేరు రవిందర్.వరంగల్ జిల్లా కాంగ్రెస్ మహిళల అధ్యక్ష.ఉపాధ్యక్షులైన కర్నాటి పార్వతమ్మ భౌరిశెట్టి శ్రీలత మరయు కూచన రవి గిన్నారం రాజు..జీవన్ లాజరస్.దుర్గప్రసాద్.రవి.పాల్గొనీ 27 భారత్ బంద్ కు సహకరిచాలని కొరారు ఈసమావేశంలో కాంగ్రెస్ సీపీఐ, న్యూడెమోక్రస్తీ,సీపీఎం, టీడీపీ, నాయకులు మేకల రవి, రాజు, వలిఉల్లాఖాద్రీ, చిలువేరు రవీందర్, పార్వతమ్మ, శ్రీలత, కూచన రవి, గిన్నారం రాజు, జీవన్ లాజరస్, దుర్గాప్రసాద్‌లు పాల్గొన్నారు.

శ్రీనివాసాచార్యకు పురస్కారం ప్రధానం

కూకట్పల్లి: నేటిధాత్రి న్యూస్ ప్రతినిధి శుక్రవారం కూకట్పల్లి నియోజకవర్గం బాలనగర్లోనీ శ్రీ హయగ్రీవ హై స్కూల్ లో ప్రఖ్యాత సాహితీవేత్త తెలంగాణ ప్రభుత్వ దశరథి పురస్కార గ్రహీత డాక్టర్ తిరునగరి 77 వ జయంతి వేడుకలు. ఈ సందర్భంగా ప్రఖ్యాత సాహితీవేత్త డాక్టర్ తిరుమల శ్రీనివాసాచార్యకు డాక్టర్ తిరునగరి జాతీయ సాహిత్య పురస్కారం 2021 అందజేశారు. అలాగే డాక్టర్ పేరిట పుస్తకపురా స్వరాలను అందజేయగా రచయితలు వేణుశ్రీ, దేవనపల్లి వీణ వాణి, రామదుర్గం మధుసూదన్ రావు, యలమర్తి అనురాధ, నక్క హరికృష్ణ, ఆత్మీయ పురస్కారలను పరాంకుశం సింహాద్రి ,వసంత మార్గం కృష్ణమూర్తి, లింగాల రజనీ, ముప్పడీ రాజు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రచయితల సంఘం జంటనగరాల శాఖ అధ్యక్షులు కందుకూరి శ్రీరాములు అధ్యక్షత వహించారు. ప్రముఖ రచయిత బెల్లంకొండ సంపత్ కుమార్, పరాంకుశం షణ్ముఖ స్వామి, గజపల్లి సత్యనారాయణ, తమిడి. యాదగిరి, డాక్టర్ భారతి దేవి శ్రీ హయగ్రీవ హై స్కూల్ ప్రధానాచార్యులు అరుణ, కోటేశ్వరరావు, తిరునగరి శ్రీనివాస్, పాల్గొన్నారు డాక్టర్ సరస్వతి కళాభారతి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో తిరునగరి రచించిన చెవులు నా కవిత జనహిత శ్రీ షిరిడి సాయిశతి గ్రంథంలను కూడా ఆవిష్కరించారు. ప్రముఖ సినీ గేయ రచయిత డాక్టర్ వెనిగళ్ళ రాంబాబు ఈ కార్యక్రమం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తిరుమల శ్రీనివాసాచార్యకు డాక్టర్ తిరునగరి జాతీయ సాహిత్య పురస్కారం 2021 అందజేత

పంటల సాగుపై అవగాహన

కమలాపూర్ హన్మకొండనేటిధాత్రి: మండల కేంద్రం కమలాపూర్ రైతు వేదికలో శుక్రవారం వరికి ప్రత్యామ్నాయంగా వేసే వివిధ పంటల సాగు యాజమాన్య పద్ధతులు పై రైతులకు అవగాహన కార్యక్రమము వ్యవసాయ అధికారులు నిర్వహించారు. ఏ ఏ పంటలను సాగు చేయాలో వివరించడం జరిగింది. అలాగే బోర్ల బావుల కింద వారి విస్తీర్ణం తగ్గించాలని సూచించడం జరిగింది. ప్రస్తుతం వరిలో ఎండు తెగులు అధికంగా ఉన్నందున హెక్సా కనాజోల్ మరియు ప్లాంట మైసిన్ కలిపి పిచికారి చేయాలి అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎ ఒ లక్ష్మారెడ్డి, శంబునిపల్లి సర్పంచ్ పెండ్యాల రవీందర్ రెడ్డి ఎఈఓ సరిత మరియు క్లస్టర్ గ్రామాల రైతులు పాల్గొన్నారు

కరోనా జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం

నర్సంపేటనేటిధాత్రి:మండలంలోని "మర్రి నర్సయ్య పల్లె" గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లో "చిల్డ్రన్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ మరియు ఎఫ్ ఎం ఎం సోషల్ సర్వీస్ సొసైటీ" ల ఆధ్వర్యంలో బాలబాలికలకు కరోనా జాగ్రత్తల పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చిల్డ్రన్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ వాలంటీర్ "బెజ్జంకి ప్రభాకర్" మాట్లాడుచు బడికి వచ్చే ప్రతీ బాలబాలిక తప్పనిసరిగా కరోనా జాగ్రత్తలు పాటించాలని కోరినారు. తప్పనిసరిగా మాస్కులు ముక్కు, మూతి, గడ్డం పూర్తిగా కప్పే విధంగా ధరించి రావాలని, ప్రతీ రోజు చేతులను బయటికి వచ్చే టప్పుడు ఇంట్లోకి వెళ్లిన తర్వాత శానిటైజర్ లేదా కనీసం సబ్బుతో నైనా శుభ్రం చేసుకోవాలని మరియు ప్రతీ విద్యార్థి గుంపులుగా సంచరించకుండా కనీసం ఆరు అడుగుల భౌతిక (సామాజిక) దూరం పాటించాలని తెలియజేశారు. విద్యార్థులకు ప్రతీ రోజు ఉపాధ్యాయులు కరోనా జాగ్రత్తలు తమ బాధ్యత గా తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయిని జానకి, ఆశ కార్యకర్త బొర్ర రమాదేవి మరియు బాలబాలికలు పాల్గొన్నారు.

తనిఖీ చేసిన ఎంపీపీ

కాటారం నేటిధాత్రి:కాటారం మండలం ఆదివారంపేట మండల పరిషత్ పాఠశాల తనిఖీ చేసిన ఎంపిపి పంథాకాని సమ్మయ్య కరోనా నిబంధనలు పాటించాలని మోహన్ కు సూచించారు విద్యార్థుల కు అవగాహన కల్పించడం జరిగిందన్నారు..ఈ కార్యక్రమంలో సర్పంచ్ దండ్రు కిష్టమ్మ,ఉప సర్పంచ్ సమ్మయ్య,డైరెక్టర్ దండ్రు రాజయ్య,గ్రామ పెద్దలు ఉన్నారు.

31 డివిజన్‌లో పూర్తిగా వ్యాక్సినేషన్

న్యూ శాయంపేట నేటిధాత్రి:మరియు సుజిత్ నగర్ పరిసర ప్రాంతాల్లో 100% వ్యాక్సినెట్టెడ్ సర్టిఫికెట్ ను 31 డివిజన్ కార్పొరేటర్ శ్రీ మామిండ్ల రాజు అందజేసిన గవర్నమెంట్ హాస్పిటల్ డాక్టర్ మౌనిక ఎంబిబిఎస్ గారు మరియు శానిటైజర్ ఇన్స్పెక్టర్ కరుణాకర్ గారు ఇట్టి కార్యక్రమంలో డాక్టర్ మౌనిక గారు కార్పొరేటర్ రాజు గారు మాట్లాడుతూ 18 సంవత్సరాలు నుండి మరియు 60 సంవత్సరాల వయసు గలవారు ప్రతి ఒక్కరు తప్పకుండా 1ఫస్ట్ అండ్ 2సెకండ్ వ్యాక్సిన్ డోసులు వేసుకోవాలని మరియు ప్రతి ఒక్కరూ మాస్కులు తప్పకుండా ధరించాలని వారు ఇరువురు అన్నారు ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది మరియు మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

కేంద్రాన్ని సందర్శించిన సెంట్రల్ హెల్త్ టీమ్

కాటారం నేటిధాత్రి:గురువారం సాయంత్రం 4 గంటలకు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కాటారం ను సెంట్రల్ హెల్త్ టీమ్ జాయింట్ డైరెక్టర్ మరియు పబ్లిక్ హెల్త్ స్పెషలిస్టు డా. చంద్రశేఖర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. డి.శ్రీరాం , రీజినల్ హెల్త్ అండ్ ఫామిలీ వెల్ఫేర్ ఆఫీస్ మెడికల్ ఆఫీసర్ డా. రవీంద్ర సందర్శించారు.కాటారం పి.హెచ్. సి.లో నేషనల్ హెల్త్ మిషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వైద్య ఆరోగ్య సేవలపై ఇన్స్పెక్షన్ చేశారు. ఒక గర్భిణి స్త్రీ కి ఎన్ని ఏ.ఎన్.సి.చెక్స్ చేస్తున్నారు, మెడికల్ ఆఫీసర్, గైనకాలజిస్టు ద్వారా ఏ.ఎన్. సి. చెకప్ లు ఎన్ని చేస్తున్నారు, హై రిస్క్ ప్రేగ్నన్సీ ని ఎలా గుర్తిస్తున్నారు, ప్రసవాలు సిజేరియన్ చేస్తున్నారా ,నార్మల్ చేస్తున్నారా, ఎలాంటి కేసులను హై లెవెల్ ఆసుపత్రికి రెఫర్ చేస్తున్నారు, ప్రభుత్వ వాహనం ద్వారానే ఇతర ఆసుపత్రులకు పంపిస్తున్నారా లేక ప్రైవేట్‌వాహనాల ద్వారా పంపిస్తున్నారా,అత్యవసరంగా బ్లడ్ కావలసివస్తే ఎలా రక్తాన్ని సమకూర్చుకుంటున్నారు అని వివరాలు రాసుకున్నారు. ఇక్కడ పేషంట్ కేస్ షీట్ వివరాలు సరిగ్గా నమోదు చేయాలని, రెఫర్ చేస్తున్న కేసులను కేస్ షీట్ ఇక్కడ ఏ, ఏ సేవలు అందించారు అనే అన్ని వివరాలు తప్పక నమోదు చేయాలని, అప్పుడే పేషంట్ కు పై ఆసుపత్రిలో ఆలస్యం కాకుండా ట్రీట్మెంట్ అందుతుందని, అనవసరంగా పేషంట్స్ ను రెఫరల్ చేయవద్దని, ఇక్కడే పేషంట్ ను పూర్తి స్థాయిలో సేవలు అందించడానికి సిద్ధంగా ఉండాలని, స్టాఫ్ నర్సులు లేబర్ రూమ్ ప్రోటోకాల్స్ పాటించాలని, ప్రసవ సమయంలో ప్రతికూల పరిస్థితులు ఏర్పడితే నైపుణ్యంతోని ప్రసవం చేసి తల్లీ బిడ్డలను రక్షించాలని, రోజు రోజుకు స్టాఫ్ నైపుణ్యాలను పెంచుకోవాలని, లేబర్ రూం లో వుండాల్సిన వస్తువులు, ఎమర్జెన్సీ మందులు సరిగ్గా ఉన్నాయా ,లేవా చూసి రాసుకున్నారు. బేబీ కిట్ లో వుండాల్సిన వస్తువులు చెక్ చేశారు. . లాబ్ పరీక్షలు జాగ్రత్తగా చేయాలని, లాబ్ లో మలేరియా, డెంగీ పరీక్షలు నిర్వహించాలని, లాబ్ టెక్నీషియన్స్ కు లాబ్ పరీక్షల మీద మంచి అవగాహన ఉండాలని, మైక్రోస్కోపిక్ స్కిల్స్ డెవెలప్ చేసుకోవాలని తెలిపారు. లేబర్ రూమ్ ఫ్యూమిగేషన్ చేసిన తేదీలను రాయాలని, లేబర్ రూమ్ ప్రోటోకాల్స్ పాటించాలని వైద్య సేవలు లబ్ధిదారులకు సరిగ్గా అందాలని, ఆశ కార్యకర్త నుండి డాక్టర్ల వరకు వృత్తి నైపుణ్యాలు పెంచుకోవలని, అన్ని విషయాలలో క్వాలిటీ ఉండాలని డా.చంద్రశేఖర్ తెలిపారు. ఉద్యోగులు మంచి హృదయంతో సేవలు అందించాలని, ప్రజల్లో నమ్మకం కలిగించాలని, ప్రతి ఒక్కరు ఆత్మ విశ్వాసంతో పని చేయాలని ఆయన చెప్పారుఈ కార్యక్రమంలో డి.ఎం.హెచ్.ఓ. డా??డి.శ్రీరాం,డా?? రవీంద్ర, మెడికల్ ఆఫీసర్, రీజినల్ హెల్త్ అండ్ ఫామిలీ వెల్ఫేర్ , హైద్రాబాద్,ప్రోగ్రాం ఆఫీసర్ డా. శ్రీదేవి, గైనకలాగిస్ట్, డా?? ఉమాదేవి , డా?? రామారావు పూనెం, క్వాలిటీ మేనేజర్ భాను కుమార్, మాస్ మీడియా ఆఫీసర్ అన్వర్, పి.ఎం.ఓ. మల్లయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ కె.వి.రాజు, సబ్ యూనిట్ ఆఫీసర్ నాగిరెడ్డి,ఏ.పి.ఎం.ఓ.బుచ్చి రాములు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరు వ్యాక్సిన్ వేసుకోవాలి

దామెర, నేటిధాత్రి:శుక్రవారం దామెర మండల కేంద్రంలోని గ్రామపంచాయతీలో కొనసాగుతున్న వ్యాక్సిన్ సెంటర్ ను, రెడ్ క్రాస్ ఆల్ ఇండియా మేంబర్ , బిజెపి పరకాల ఇంచార్జి, డాక్టర్ పేసర్ విజయ్ చందర్ రెడ్డి, పరిశీలించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ కరోనా వ్యాక్సిన్ తీసుకోవాలని, కరోనా వ్యాక్సిన్ వల్ల భయపడాల్సిన పని లేదని, దేశ ప్రధాని నరేంద్ర మోడీ దేశ ప్రజలందరికీ కరోనా వ్యాక్సిన్ అందుబాటులో ఉంచారని, ప్రపంచంలోనే భారతదేశంలో కరోనా వ్యాక్సిన్ అందరికీ అందుబాటులోకి తెచ్చిన ఘనత నరేంద్ర మోడీ దని అన్నారు, కానీ రాష్ట్ర ప్రభుత్వం, కెసిఆర్ బొమ్మ పెట్టుకుని వ్యాక్సిన్ రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న ట్లు చెప్పుకోవడం చాలా సిగ్గుచేటని ఖండించారు, ముందుగా నరేంద్ర మోడీ ఫోటో పెట్టాలని అన్నారు, సొమ్మొకడిది సోకొకడిది లా రాష్ట్ర ప్రభుత్వ తీరు ఉందని అని అన్నారు, ఈ కార్యక్రమంలో, బిజెపి హనుమకొండ ఉపాధ్యక్షులు దామేర సర్పంచ్, గురీజాల శ్రీ రామ్ రెడ్డి, బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు జంగలి నాగరాజు, వైద్య సిబ్బంది ఏఎన్ఎంలు,పిఎసిఎస్ డైరెక్టర్ రతన్, బిజెపి నాయకులు, రమేష్, పృథ్వి ,నాగరాజు, పిట్టల రమేష్, సంపత్, బుచ్చిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు,

విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలి

నర్సంపేట నేటి ధాత్రి:ఈ నెల 27 జరిగే విద్యా సంస్థల బంద్ ను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి యారప్రశాంత్ పిలుపునిచ్చారునర్సంపేట పట్టణంలో జిల్లా కమిటీ సభ్యులు రాకేష్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశంలో ప్రశాంత్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా బిజెపి ప్రభుత్వం విద్యా రంగంలో అనేక మార్పులు తీసుకొచ్చే ప్రయత్నం చేస్తుందని జాతీయ నూతన విద్యా విధానం పేరుతో పాఠ్యపుస్తకాల్లో అశాస్త్రీయ విద్యను చోప్పించి ప్రయత్నం చేస్తుందని విద్యార్థులను మూఢనమ్మకాల వైపు మళ్లించే ప్రయత్నంలో ఉందన్నారు. దేశంలో సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పిన బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరాలు గడిచినా ఇప్పటికే ఈ ఉద్యోగాల ఊసేలేదని దాంతో పాటు దేశంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలైన ఎల్ఐసి, బిఎస్ఎన్ఎల్, రైల్వే, ఎయిర్లైన్స్ ,సింగరేణి ఇతర మిగతా సంస్థలను కూడా కార్పొరేట్లకు కట్టబెట్టే ఆలోచనలో బిజెపి ప్రభుత్వం ఉందని, రైతాంగాన్ని కాపాడుకునే దిశగా, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా, ప్రజా, విద్య వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న బీజేపీ పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేయాల్సిన అవసరం ఏర్పడిందని పేర్కొన్నారు.రాజకీయ పార్టీలు,ప్రజా సంఘాలు సెప్టెంబర్ 27 న చేపట్టిన భారత్ బంద్ కు, రాష్ట్రంలో ఉన్నటువంటి విద్యార్థి సంఘాలు మద్దతు తెలుపుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు రంజిత్, గణేష్, నగేష్, భానోత్ అనిల్, శ్రీనివాస్, కృష్ణ, శ్రీకాంత్, శ్రీనివాస్, క్రాంతి, శివ, తదితరులు పాల్గొన్నారు.

ఫోరమ్ జిల్లా అధ్యక్షులుగా ప్రభాకర్

రాయపర్తి(వరంగల్ రూరల్)నేటి ధాత్రి: సెప్టెంబర్ 24 మండల కేంద్రానికి చెందిన మాచర్ల ప్రభాకర్ ఉద్యమ సమయంలో చురుకుగా పని చేసి మండలంలోఉద్యమ కారునిగా మంచి పేరు సంపాదించుకున్న మాచర్ల ప్రభాకర్ ను తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ వరంగల్ జిల్లా అధ్యక్షులు గా నియమించినట్లు శుక్రవారం పత్రిక ప్రకటనలో తెలిపారు నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ కు రాష్ట్రకమిటీ కి కృతజ్ఞతలు తెలిపారు

యాసంగిలో వరి పంటలు వేయకూడదు

చిట్యాల నేటిధాత్రి:జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలోని నైన్ పాక గ్రామంలో శుక్రవారం రోజున రైతులకు శిక్షణ కార్యక్రమం చేపట్టడం జరిగింది అని అని మండల వ్యవసాయ అధికారి నాలిక రఘుపతి తెలియజేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా వ్యవసాయ అధికారి విజయ భాస్కర్ మాట్లాడుతూ యాసంగి లో వరి పంటకు బదులుగా నూనెగింజల నువ్వులు వేరుశెనగ మినుములు పెసలు పొద్దుతిరుగుడు పంటి పప్పు దినుసులను పంటలు వేయాలన్నారు, నూనె గింజల కొరత ఎక్కువగా ఉండడం వల్ల రైతులు ఈ పంటలు పండించడం వల్ల అధిక లాభాలు పొందవచ్చని అన్నారు , మండల వ్యవసాయాధికారి రఘుపతి మాట్లాడుతూ మరి లో అగ్గి తెగులు నివారణ కోసం ట్రైసైక్లోజేలు. 06శాతం వేరుశెనగ తెగులు నివారణకుసాఫి కొనేజల్1 మిల్లీలీటర్ లేదాటేబు కొనేజల్ మిశ్రమం పిచికారి చేసి వాడాలి రింకు నివారణకోసం జింక్ సల్ఫేట్20 మిల్లీలీటర్లు పిచికారి చేయాలి అలాగే పత్తిలో రసం పీల్చే పురుగు నివారణకుఏమో మేకటిక్పెండో మోటో వాడాలన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచి కోట్ల లక్ష్మి ఎంపీటీసీ రమేష్ ఏఈఓ మరియు రైతులు సమ్మయ్య రమేష్ రవి మొదలగు రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

27న భారత్ బంద్‌ను జయప్రదం చేయాలి

నేటిధాత్రి డెస్క్:కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల27 న భారత్ బంద్ జయప్రదం చేయాలని ఏ ఐ సి టి యూ రాష్ట్ర నాయకులు పనాస ప్రసాద్ అన్ని వర్గాల ఉద్యోగులను కార్మికులను కోరారు శుక్రవారం ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులో భారత్ బంద్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం సందర్భంగా పనాస ప్రసాద్ మాట్లాడుతూ అనేక దశాబ్దాలుగా పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దుచేయడం సహించారానిదన్నారు ,కార్మికులకు మేలు చేస్తామని వాగ్దానం చేసిన మోడీ అధికారంలోకి రాగానే కార్మిక వ్యతిరేక విధానాలు అమలు చేయడం దారుణమని అన్నారు, 44కార్మిక చట్టాలను 4 కోడ్ లుగా చేసి కార్మికులకు తీరని నష్టం చేస్తున్నారన్నారు బ్యాంక్, ఎల్ ఐ సి, రైల్వే ,రక్షణ , అంతరిక్ష ,, నావి , ఎయిర్ ఫోర్స్ , తదితరప్రభుత్వ రంగ సంస్థలలో విదేశీ ,స్వదేశీ పెట్టుబడిదారులకు వాటాలు ఇస్తూ ప్రైవేటికరిస్తూ , ప్రభుత్వ రంగాన్ని లేకుండా చేసే కుట్రలు చేస్తున్నారని అన్నారు, ఇప్పటికయినా కార్మిక ఉద్యగ వ్యతిరేక విధానాలను విడనాడాలని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఏ ఐ సి టి యూ జిల్లా ఉపాధ్యక్షులు సుంచు జగదీశ్వర్ , రాయినేని అయిలయ్యా , నరహరి తదితరులు పాల్గొన్నారు

పాలించడం చేత కాకపోతే గద్దె దిగాలి

బైక్ ర్యాలీ నిర్వహించిన ఎంసిపిఐ(యు), ఏఐకెఎఫ్

నర్సంపేట, నేటిధాత్రి :ప్రజలపై భారాలు మోపడమే పనిగా పెట్టుకొని పెట్టుబడిదారి వర్గాల్లో బందీగా మారిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పాలించడం చేతకాకపోతే గద్దె దిగాలని అఖిల భారత కిసాన్ ఫెడరేషన్ (ఏఐకెఎఫ్) రాష్ట్ర సహాయ కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. ఈ క్రమంలో మోడీ ప్రభుత్వం తెచ్చిన 3 వ్యవసాయ నల్ల చట్టాలు, నూతన విద్యుత్ బిల్లు రద్దు చేయాలని, వ్యవసాయానికి ప్రాథమికంగా కనీస మద్దతు ధరలకు చట్టబద్ధ హక్కు ఇచ్చే చట్టం చేయాలని డిమాండ్ చేస్తూ 27న తలపెట్టిన భారత్ బంద్ ను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. శుక్రవారం భారతం మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య), అఖిల భారత కిసాన్ ఫెడరేషన్(ఏఐకెఎఫ్) ఆధ్వర్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ నర్సంపేట స్థానిక అంబేద్కర్ సెంటర్ నుంచి మోటార్ సైకిల్ ర్యాలీ చేపట్టారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఢిల్లీ సరిహద్దుల్లో బిజెపి ప్రభుత్వం కల్పిస్తున్న అడ్డంకులు ఆటంకాలు సృష్టించినా తట్టుకొని గత పది నెలలుగా ఢిల్లీ సరిహద్దు రైతులు శాంతియుతంగా ఆందోళన కొనసాగిస్తున్నారని అన్నారు. గడ్డకట్టే చలిలో మండే ఎండ లో రైతులు ఆందోళన కొనసాగించడం అభినందనీయమన్నారు. రైతు ఉద్యమాన్ని దెబ్బతీయడానికి ఉద్యమంలో చీలికలు తీసుకురావడానికి బిజెపి అనేక ప్రయత్నాలు చేస్తోందని ఆరోపించారు . బిజెపి రాజకీయ ఉద్దేశంతో రైతులు చేస్తున్న పోరాటాన్ని నీరుగార్చేందుకు తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు. ఈ ఉద్యమంలో ఆరువందల యాభై మందికి పైగా రైతులు మరణించగా వేలాది మంది రైతులు గాయపడ్డారని గుర్తు చేశారు. మోడీ ప్రభుత్వం తెచ్చిన 3 నల్ల చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు .కాంట్రాక్టు చట్టాల వల్ల బడా కంపెనీలు కోరిన వాణిజ్య పంటలు పండిస్తూ, చివరకు తమకు అవసరమైన ఆహారధాన్యాలు కూడా పండించుకునే స్వేచ్ఛను రైతులు కోల్పోతారని అన్నారు. భారీ స్థాయిలో యాంత్రీకరణ వల్ల పని దినాలు మరింతగా తగ్గిపోయి వ్యవసాయ కూలీలకు ఉపాధి మరింత తగ్గుతుంది అన్నారు. వెంటనే 3 వ్యవసాయ నల్ల చట్టాలను రద్దుచేయాలని, నూతన విద్యుత్ సవరణల బిల్లును ఉపసంహరించుకోవాలని, కార్మికవర్గ హక్కులను కాలరాసే లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, ఆదివాసులు తదితర ప్రాంతాల్లో సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని వారు కోరారు. ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకొని కార్పొరేట్, ప్రైవేటు విద్యాసంస్థలు నియంత్రించి, నిత్యావసర సరుకులు ధరలు అయినా పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. ఇటీవల కురిసిన వర్షాల మూలంగా పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు . రోజురోజుకు పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని కోరారు. తరతరాలుగా పోడు భూములను సాగు చేసుకుని జీవనం కొనసాగిస్తున్నా పోడు సాగు దారులకు హక్కు పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో పార్టీ డివిజన్ కార్యదర్శి కన్నం వెంకన్న, జిల్లా నాయకులు కుసుంభ బాబురావు, నాగేల్లి కొమురయ్య ,సింగతి మల్లికార్జున్, పావురాల సీతారాములు ,బత్తిని కుమారస్వామి, మాతంగి బాబురావు ,వెండి రాజు, కంజర్ల రంజాన్, నోముల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

స్కీమ్ వర్కర్ల కు కనీస వేతనం ఇవ్వాలి

మిర్యాలగూడ, నేటిధాత్రి:వివిధ ప్రభుత్వ పథకాల్లో పనిచేస్తున్న స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనాలు ఇవ్వాలని ఏ ఐ టి యు సి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేశవ్యాప్త ఆందోళనలో భాగంగా శుక్రవారం మిర్యాలగూడ ఆర్డిఓ కార్యాలయం ముందు ఏఐటీయుసి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యాహ్న భోజనం, ఆశ ,అంగన్వాడి స్కీమ్ లో పనిచేస్తున్న కార్మికులకు గౌరవ వేతనం అమలు చేస్తున్నారని వారికి వచ్చే వేతనాలు ఏ మూలకూ సరిపోవడం లేదని ఆరోపించారు. ప్రాణాలు పణంగా పెట్టి పని చేస్తున్నటువంటి కార్మికులకు కనీస వేతనాలను అమలు చేయక పోవటం సిగ్గుచేటని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను సమూలంగా మారుస్తూ పెట్టుబడిదారులకు కొమ్ము కాస్తుందని విమర్శించారు. కార్మికులకు కరోనా భీమా 50 లక్షలు అందరికీ వర్తింపజేయాలని కరోణ తో చనిపోయిన కార్మికులకు 10 లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలని దేవేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. కార్మికుల హక్కుల కోసం పోరాటాన్ని తీవ్రతరం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు ,ఏఐటీయూసీ డివిజన్ కార్యదర్శి ఎండీ సయీద్ ,మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షురాలు బంటు రాజేశ్వరి ,దామరచర్ల మండల కార్యదర్శి డి లింగనాయక్, విజయలక్ష్మి ,రాంబాబు, సత్యవతి, పద్మ ,ముసలయ్య,వెంకమ్మ, గోవిందమ్మ, విమల ,మంగమ్మ, వెంకటమ్మ,అరుణ ,మేరమ్మ ,గుండమ్మ ఎల్లమ్మ ,సైదాబీ తదితరులు పాల్గొన్నారు.

టిఆర్ఎస్ పార్టీలో చేరిక

కూకట్పల్లి నేటిధాత్రి: న్యూస్ ప్రతినిధి)కూకట్పల్లికి చెందిన కాంగ్రెస్ సీనియర్ లీడర్ బచ్చలి మధుసూదన్ తో పాటు కొంత మంది కాంగ్రెస్ కార్యకర్తలు.. శుక్రవారం రోజు కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలో చేరారు... ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్య మంత్రి కేసీఆర్ గారి ఆధ్వర్యంలో... ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కూకట్పల్లి నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేస్తున్నారని గతంలో ఎన్నడూ లేని పనులు ఈ ఆరేళ్లలో జరిగాయని ..కళ్ల ముందు జరుగుతున్న అభివృద్ధిని చూసి టిఆర్ఎస్ పార్టీలో చేరామని తెలిపారు.కూకట్పల్లి ఎమ్మెల్యే కృష్ణారావు సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలో చేరిక.

భారత్ బంద్‌ని విజయవంతం చేయాలి

ములుగు:గోవిందరావుపేట:నేటిధాత్రి: గోవిందరావుపేట మండల కేంద్రంలో సీపీఐ, సీపీఎం, తెలుగుదేశం, వై.ఎస్.ఆర్. తెలంగాణ పార్టీలన్ని కలిసి ఏర్పాటు చేసిన అఖిల పక్ష సమావేశానికి కాంగ్రెస్ పార్టీ సహకార సంఘ అధ్యక్షులు పన్నాల ఎల్లారెడ్డి గారు మరియు గోవిందరావుపేట మండల నాయకులు హాజరయి సెప్టెంబర్ 27న భారత్ బంధును విజయవంతం చేయాలని కోరారు. అనంతరం ఎల్లారెడ్డి గారు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి గారి పిలుపు మేరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరికి నిరసనగా సెప్టెంబర్ 27న భారత్ బంధు విజయవంతం చేయాలని కోరుతూ, మండలంలోని ప్రతి కాంగ్రెస్ కార్యకర్తలు 26 మరియు 27న జరుగు బైక్ ర్యాలీ హాజరయి భారత్ బంధును విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారాంనాయక్, మండల ప్రధాన కార్యదర్శి వేల్పుగొండ పూర్ణ, కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, పాలడుగు వెంకటకృష్ణ, సూదిరెడ్డి జనార్దన్ రెడ్డి, సూడి సత్తిరెడ్డి, జంపాల చంద్రశేఖర్, గ్రామ అధ్యక్షులు రామచంద్రపు వెంకటేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.